ప్రజాశక్తి

బుధవారం 25 డిసెంబర్ 2024 8 పేజీలు

ప్రకాశం బాపట్ల

చిన్నారులతో మాట్లాడుతున్న ప్రిన్సిపల్ సెక్రటరీ సూర్యకుమారి

### అంగన్‌వాడీల్లో

# చిన్నారుల సంఖ్య పెంచండి

**ఐసిడిఎస్ ప్రిన్సిపల్ సెక్రటరీ సూర్యకుమారి**

**ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్, మద్దిపాడు**

అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారుల సంఖ్య పెంచాలని రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సూర్యకుమారి ఆదేశించారు. మంగళవారం రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ప్రకాశం జిల్లా మద్దిపాడు, ఒంగోలులలో పర్యటించారు. మద్దిపాడు ప్రాజెక్ట్ పరిధిలోని కొన్ని అంగన్‌వాడీ కేంద్రాలను తనిఖీ చేశారు. అంగన్‌వాడీకి వచ్చే చిన్నారులతో కాసేపు ముచ్చటించి, వారిని కుశల ప్రశ్నలు వేసి సమాధానం రాబట్టారు. అంగన్‌వాడీ కేంద్రాలలో పిల్లలు హాజరు శాతం తక్కువగా ఉండటం గమనించి చిన్నారుల సంఖ్య పెంచాలని సూచించారు. అనంతరం ఒంగోలులో ▶ 2లో

# ముంచుతున్న ముసురు..

- రైతుల వెన్నువిరుస్తున్న వర్షాలు
- పొగాకు, మినుము, శనగ, మిరప పంటలకు తీవ్ర నష్టం
- ఆందోళనలో రైతులు..
- ప్రత్యామ్నాయాలపై దృష్టి కీలకం

**ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో**

**బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో జిల్లావ్యాప్తంగా ముసురుపట్టింది. మంగళవారం ఉదయం నుంచీ ఎడతెరిపి లేని జల్లు, చలిగాలులు.. భారీ వర్షంలా కనిపించకపోయినా సన్నని జల్లు రోజంతా కొనసాగింది. ఈ ముసురు వానే ప్రమాదకరం. పంటలకు అవసరమైనపుడు పడితే చాలా మేలు చేస్తుంది. అవసరం లేనప్పుడు పడితే తీవ్రనష్టం జరుగుతుంది. పంటలన్నీ తడిచిముద్దవుతాయి. డిసెంబరు ఆఖరులో వచ్చిన ఈ అకాలవర్షాల వల్ల నష్టం తప్ప లాభం ఎప్పుడూ లేదు. గతంలోనూ అకాల వర్షాలకు చేతికందే పంటలు నేలపాలయ్యాయి. ఇప్పుడు వాణిజ్య పంటలకు భారీ నష్టంగా భావిస్తున్నారు.**

పొగాకు ఆకు కొట్టుడుకు వచ్చింది. చాలా చోట్ల ఆకును కొట్టి బ్యారన్‌లకు ఎత్తుతున్నారు. పొగాకు పంటకు తీవ్ర నష్టం. తోటల్లో జిడ్డు కారిపోతుంది. తోటలు ఏపుగా పెరిగిపోతాయని రైతులు చెబుతున్నారు. నాణ్యత కూడా తగ్గిపోతుంది. మిర్చి కూడా కాయలు తడిచి కుళ్లిపోతాయి. రంగు మారిపోతాయి. చెట్లు కూడా కుళ్లిపోయే ప్రమాదం ఉంది. మినుము ఈ పాటికే దెబ్బతింది. ఆలస్యంగా సాగు చేసిన చోట్ల కలుపు సమస్య పెరిగేలా ఉంది. పొలాల్లో దిగాలంటే నీళ్లు ఉంటాయి. కలుపు పెరిగి ఎందుకూ పనికి రాకుండా పోతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. శనగకు అదును దాటిపోయింది. ఈ పాటికే సాగు చేసిన ప్రాంతాల్లో ఈ వర్షం ఉపయోగం లేదు. శనగలోనూ కలుపు పెరిగే ప్రమాదం ఉంది. శనగకూ నష్టమేనంటున్నారు. ఇలా ఏ పంటకూ ఈ వర్షం ఉపయోగం లేదు. తీవ్రంగా నష్టం. పశ్చిమ ప్రాంతాల్లోనూ మిర్చి కలాల్లో ఉంది. రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. కంది, జొన్న సజ్జ వంటి పంటలకూ వర్షం వల్ల నష్టం తప్పదంటున్నారు. కంది పూత, పిందెలు రాలిపోతాయంటున్నారు. వరికి తప్ప ఏ పంటకూ వర్షాల వల్ల లాభం ఉన్నట్లు కనిపించడం లేదు. వాతారణానికి పంటలకు చీడలు కూడా ఆశించే పరిస్థితి ఉంది. ఇప్పుడున్న పరిస్థితుల్లో ప్రత్యామ్నాయం ఏమిటన్నదీ చూడాలి. ఈ ఏడాది వరుసగా బంగాళాఖాతంలో ఏర్పడుతున్న అల్పపీడనాల వల్ల పంటలకు దశలవారీగా నష్టం జరుగుతోంది. ఇప్పటికే రెండు సార్లు పంటలు దెబ్బతిన్నాయి. నష్టం ఎంతనేది తేల్చి నివేదికలు పంపారు. రైతులకు ఏ సాయం అందకుండానే మళ్లీ ఇప్పుడు వర్షం వచ్చింది. రబీ సాగు దాదాపుగా ప్రశ్నార్థకంగానే మారింది. వర్షాల వల్ల అన్ని రకాల పంటలకు తీవ్ర నష్టమని రైతుసంఘం నేత జె.జయంతిబాబు తెలిపారు. పొగాకు, మిర్చి, మినుము, శనగ ఇలా అన్ని రకాల పంటలూ దెబ్బతింటాయన్నారు. కలుపులు పెరిగి ఏం చేయలేని పరిస్థితి వస్తుందన్నారు. ప్రత్యామ్నాయాలపై వ్యవసాయశాఖ దృష్టి సారించాలని కోరారు.

పిసిపల్లిలో మినుము పంట

## జిల్లా ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు

**మంత్రి డిబివి స్వామి**

**ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్**

క్రిస్మస్ పర్వదినం సందర్భంగా క్రైస్తవులకు, జిల్లా ప్రజలకు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి శుభాకాంక్షలు తెలియజేశారు. త్యాగం, ప్రేమ, కరుణకు చిహ్నం క్రిస్మస్ పండుగని, మానవాళి కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడు యేసుక్రీస్తు అని తెలిపారు. ఆయన బోధనలు ప్రపంచాన్ని ఎంతగానో ప్రభావితం చేశాయని, శాంతి, కరుణ, సహనం, ప్రేమతో జీవించిన క్రీస్తు జీవన గమనం అందరికీ ఆచరణీయమన్నారు. 'నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమించు' అన్న యేసు క్రీస్తు మాటలు గుర్తు చేసుకుంటూ.. సర్వ మానవాళికి మేలు కలగాలని మంత్రి ఆకాంక్షించారు.

## 'గుప్త నిధుల' ముఠా అరెస్టు

▶ 3లో

28వ వర్ధంతి

జననం: 16-6-1915

మరణం: 25-12-1996

స్వర్గీయ శ్రీ పోతుల చెంచయ్య గారు

ప్రకాశం జిల్లా పరిషత్ మాజీ ఛైర్మన్

మా తండ్రిగారైన జిల్లా పరిషత్ మాజీ అధ్యక్షులు స్వర్గీయ శ్రీ పోతుల చెంచయ్య గారి 28వ వర్ధంతి కార్యక్రమాల్లో పాల్గొనేందుకు నేడు టంగుటూరు విచ్చేయుచున్న ముఖ్య అతిధులు

డా॥ దోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖామాత్యులు గారికి

శ్రీ మాగుంట శ్రీనివాసులురెడ్డి ఎంపీ, ఒంగోలు గారికి,

శ్రీ దామచర్ల సత్యనారాయణ (సత్య) రాష్ట్ర మారిటైం బోర్డు ఛైర్మన్ గారికి

శ్రీ దామచర్ల జనార్ధన్‌రావు శాసనసభ్యులు, ఒంగోలు గారికి,

మరియు ఇతర అతిధులకు స్వాగతం... సుస్వాగతం..

ఇట్లు

పోతుల రామారావు, B.Sc,(Ag) మాజీ శాసనసభ్యులు, కందుకూరు

పోతుల క్రిష్ణారావు

పోతుల నరశింహారావు

పోతుల రాజేంద్ర ప్రసాద్

# ఆ ఇళ్లపట్టాలు రద్దవుతాయా.?

- వైసీపీ ప్రభుత్వంలో ఇచ్చిన ఇళ్ల పట్టాలు రద్దు చేస్తామంటున్న ఎమ్మెల్యే జనార్ధన్
- అప్పుడు ఇచ్చినవి బోగస్ పట్టాలని వ్యాఖ్య
- పట్టాలు పొందిన వారిలో అలజడి రేపుతున్న జనార్ధన్ వ్యాఖ్యలు
- మళ్లీ మొదటికి రానున్న లబ్ధిదారుల ఎంపిక..?

ఎన్ అగ్రహారంలో ఇళ్ల పట్టాలిచ్చిన స్థలం (ఫైల్)

**ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్**

**'ఎన్ అగ్రహారంలో ఇచ్చిన బోగస్ ఇళ్ల పట్టాలు రద్దు చేస్తాం. ఆధార్, ఓటర్ కార్డు ఉండి ఇల్లు లేని నిరుపేదలకు రెండు సెంట్ల స్థలంలో ఇల్లు కట్టించి సొంత ఇంటి కల నెరవేరుస్తాం' ఇవీ ఓ న్యూస్ ఛానల్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఇటీవల ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ చేసిన వ్యాఖ్యలు.**

**ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం నగరంలో చర్చనీయాంశంగా మారాయి. ఎమ్మెల్యే వ్యాఖ్యల నేపథ్యంలో గత వైసీపీ ప్రభుత్వంలో ఇచ్చిన ఇళ్ల పట్టాలకు విలువెంత..? అనే చర్చ సర్వత్రా జరుగుతుంది.**

నవరత్నాలు-పేదలందరికీ ఇల్లు పథకంలో భాగంగా గత వైసీపీ ప్రభుత్వంలో నగరంలో దాదాపు 20 వేల మందికి ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఒంగోలు వచ్చి ఆయన చేతుల మీదుగా పట్టాల పంపిణీని ప్రారంభించారు. ఎన్.అగ్రహారం, వెంగముక్కపాలెం సమీపంలో లేఅవుట్లు వేసి అధికారులు లబ్ధిదారులకు ప్లాట్లు కూడా కేటాయించారు. అయితే పొజిషన్ మాత్రం చూపలేదు. అప్పట్లో ఎన్నికల కోడ్ రావడంతో పొజిషన్ చూపే కార్యక్రమం నిలిచిపోయింది. ఆరు నెలల క్రితం జరిగిన ఎన్నికల్లో వైసిపి ఓటమిపాలైంది. రాష్ట్రంలో టిడిపి, జనసేన, బిజెపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. కొత్త ప్రభుత్వం తమకు గతంలో ఇచ్చిన పట్టాలకు పొజిషన్ చూపించి ఇల్లు కట్టించి ఇస్తుందని పట్టాలు పొందిన లబ్ధిదారులు ఆశతో ఎదురుచూస్తున్నారు. అయితే గతంలో ఇచ్చిన పట్టాలన్నీ బోగస్ అని, వాటిని రద్దు ▶ 2లో

## ఆ ఇళ్లపట్టాలు రద్దవుతాయా.?

(మొదటిపేజీ తరువాయి)

చేస్తామని ఎమ్మెల్యే జనార్ధన్ ఇప్పుడు ప్రకటన చేయడాన్ని అర్హులైన లబ్ధిదారులు జీర్ణించుకోలేకపోతున్నారు.

**ఆ పట్టాలకు విలువ అంతేనా.?**

నవరత్నాలు- పేదలందరికీ ఇల్లు పథకంలో అప్పటి ప్రభుత్వం దాదాపు మూడేళ్ల పాటు పరిశోధించి సచివాల యాల వారీగా ఇళ్ల పట్టాలకు అర్హులైన లబ్ధిదారుల జాబితాలు తయారు చేసింది. నాలుగంచెల విధానంలో ఆన్లైన్ ప్రక్రియలో లబ్ధిదారుల అర్హతలు పరిశీలించి జాబితాలు తయారు చేశారు. ఎంపిక చేసిన లబ్ధిదారులకు ఎన్నికలకు ముందు సచివాలయాల వారీగా రిజిస్ట్రేషన్ చేసిన పట్టాలు అందజేశారు. అప్పటి కలెక్టర్ నేతత్వంలో పలువురు వీఆర్వోలకు అధికారాలు ఇచ్చి లబ్ధిదారులకు పట్టాలు రిజిస్ట్రేషన్ చేసి ఇచ్చారు. అప్పటి ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి దుస్తులు పెట్టి మరీ లబ్ధిదారులకు ఎన్నికలకు ముందు పట్టాలు అందజేశారు. రిజిస్ట్రేషన్ చేసి ఇచ్చిన పట్టా కావడంతో చట్టప్రకారం పట్టాపై తమకు అన్ని విధాలుగా అర్హతలు ఉంటాయని, తమకు ఏనాటికైనా పొజిషన్ చూపిస్తారని లబ్ధిదారులు కోటి ఆశలతో ఉన్నారు. ఇప్పుడు ఎమ్మెల్యే జనార్ధన్ చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో నాడు వైసీపీలో ఇచ్చిన పట్టాలకు రద్దవుతాయా.? అని లబ్ధిదారులు చర్చించుకుంటున్నారు.

**అనర్హులను తేలుస్తామని చెప్పి.!**

దామచర్ల జనార్ధన్ ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత మూడు మాసాలకు ఒంగోలు కార్పొరేషన్ కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నాడు ఆయన మీడియాతో మాట్లాడుతూ అప్పటి వైసిపి ప్రభుత్వం ఇచ్చిన ఇళ్ల పట్టాల్లో అనర్హులు ఉన్నారని, లబ్ధిదారులందరినీ విచారించి అనర్హులను తొలగించి, అర్హులను తేలుస్తామని, అర్హులకు రెండు సెంట్లు స్థలం ఇస్తామని ప్రకటించారు. పట్టాలు పొందిన వారిలో అర్హులు, అనర్హులను తేల్చేందుకు పలువురు అధికారులు, కార్పొరేటర్లతో కమిటీ ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఎమ్మెల్యే చేసిన ప్రకటన ఆచరణకు నోచలేదు. పుడు ఎన్.అగ్రహారంలో ఇచ్చిన బోగస్ పట్టాలను రద్దు చేస్తామని ఎమ్మెల్యే జనార్ధన్ ప్రకటించారు.

**మళ్లీ మొదటికి రానున్న లబ్ధిదారులు ఎంపిక.!**

ఆధార్, ఓటర్ కార్డు ఉండి అర్హులైన నిరుపేదలకు రెండు సెంట్లు స్థలం ఇచ్చి ఇల్లు కట్టించి ఇస్తామని ఎమ్మెల్యే జనార్ధన్ చెబుతున్నారు.నగరంలో ఇళ్ల స్థలాలకు అర్హులైన లబ్ధిదారులను గుర్తించే కార్యక్రమం మరలా ఈ ప్రభుత్వం చేపట్టనుందని ఎమ్మెల్యే ప్రకటన స్పష్టం చేస్తుంది. అదే జరిగితే ఇళ్ల స్థలాలకు అర్హులైన లబ్ధిదారుల ఎంపిక మరలా మొదటికి రానుంది. ఈ ప్రభుత్వం అర్హులైన లబ్ధిదారుల ఎంపిక ఎప్పటిలోగా పూర్తి చేస్తుంది, రెండు సెంట్లు స్థలం ఎప్పుడు ఇస్తుంది అనేది భవిష్యత్తులో తేలనుంది.

**అనర్హులను తేల్చకుండా...?**

గత ప్రభుత్వం ఇళ్ల పట్టాలు ఇచ్చిన వారిలో అనర్హులు ఉన్నారనేది ఎమ్మెల్యే జనార్ధన్ ఆది నుంచి చేస్తున్న ఆరోపణ. మరోవైపు నాడు ఇచ్చిన పట్టాలన్నీ కూడా బోగస్ పట్టాలు అనేది ఆయన చేస్తున్న మరో ఆరోపణ. గత ప్రభుత్వం పట్టాలు మంజూరు చేసిన వారిలో అనర్హులు ఉంటే విచారించి వారి పట్టాలు రద్దు చేయడంలో ఎవరికీ ఎలాంటి అభ్యంతరాలు ఉండవు. అయితే మొత్తంగా ఇచ్చిన పట్టాలన్నీ రద్దు చేస్తామని చెప్పడం దేనికి సంకేతం అనే చర్చ రాజకీయ వర్గాల్లో పెద్ద ఎత్తున జరుగుతుంది. ఈ క్రమంలో నాడు వైసిపి ప్రభుత్వం ఇచ్చిన పట్టాలకు విలువెంత...? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

సుధాకర్‌కు అభినందనలు

## ప్రిన్సిపల్‌గా సుధాకర్

ప్రజాశక్తి - బల్లికురవ

బల్లికురవ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్‌గా కె. సుధాకర్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు.గత ఏడేళ్లుగా కళాశాలకు పూర్తి స్థాయి ప్రిన్సిపల్ లేదు. దీంతో కళాశాల అభివద్ధిలో కొంత వెనుకబడింది. ప్రస్తుతం ప్రిన్సిపల్‌గా బాధ్యతలు చేపట్టిన సుధాకర్ గతంలో ఇక్కడ పనిచేసిన అనుభవం ఉంది. ఈ సందర్భంగా సుధాకర్‌కు కళాశాల అధ్యాపకులు అభినందనలు తెలిపారు.

---

మహారాజశ్రీ ఒంగోలు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు

**O.S.No: 372/2023**

కెనర బ్యాంక్, నెల్లూరు బస్టాండ్ బ్రాంచి, రిప్రజెంటెడ్ బై బ్రాంచి మేనేజరు ఒంగోలు..... వాది

వర్సెస్

1.తోట హసీనా వగైరా ...ప్రతివాదులు

**To**

1) తోట హసీనా, భర్త ఫణి సంజయ్, డోర్ నెంబర్:256, 4th లైన్, రాజీవ్ గృహకల్ప, కొప్పోలు రోడ్, ఒంగోలు,ప్రకాశం జిల్లా.

2)తోట ఫణి సంజయ్, డోర్ నెంబర్:256, 4th లైన్, రాజీవ్ గృహకల్ప, కొప్పోలు రోడ్, ఒంగోలు,ప్రకాశం జిల్లా.

వాది దావా పరిహారము రాబట్టుకోను నిమిత్తం పై నెంబరు మీ పై దావా దాఖలు చేయగా మీకు దావా సమన్లు నిమిత్తము తేది : 11.02.2025 న ఉదయం 10 గంటల 30 నిమిషాలు వాయిదా ఉన్నందున మీరు స్వయంగా గాని లేక వకీలు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపగలరు లేని యెడల మీ పరోక్షమందువిచారించి తీర్మానించబడునని తెలియజేయడమైనది.

// కోర్టువారి ఉత్తర్వుల మేరకు. //

ఇట్లు
**దండూరి వెంకటేశ్వర్లు,**
వాది తరపు న్యాయవాది,
జిల్లా కోర్టు ఆవరణ, ఒంగోలు,
ప్రకాశం జిల్లా
సెల్ : 9397865123

---

## అంగన్‌వాడీల్లో చిన్నారుల సంఖ్య పెంచండి

(మొదటిపేజీ తరువాయి)

గల బాలసదన్‌ను, శిశు గృహను సందర్శించి అక్కడ వారికి అందుతున్న సౌకర్యాలు, మౌలిక వసతులపై ఆరా తీశారు. బాలసదన్ శిశు గహాలో సౌకర్యాలు మరింత మెరుగుపరచాలని ప్రిన్సిపల్ సెక్రటరీ ఆదేశాలు జారీ చేశారు. బాలసదన్‌లోని చిన్నారులు మధ్య క్రిస్మస్ వేడుకలు జరిపారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి చిన్నారులకు తినిపించారు. చిన్నారులు క్రిస్మస్ తాత వేషధారణలతో సందడి చేశారు. ప్రిన్సిపల్ సెక్రటరీ వెంట ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ హేనా సుజన్, ఒంగోలు ఆర్డీవో లక్ష్మి ప్రసన్న, తహశీల్దార్ సుజన్‌కుమార్ సిడిపిఓలు, కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

---

ప్రకటన

మహారాజశ్రీ అద్దంకి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

**O.S. No: 244/2004**

Between :

1) ఓరుగంటి రాఘవరెడ్డి (డైడ్) &6 గురు ఇతరులు ...... వాదులు

And

1) భీమనాదం వెంకటేశ్వర రెడ్డి (డైడ్) &14 మంది ఇతరులు ........ ప్రతివాదులు

***To***

1) పాకనాటి సుభాషిని **(5వ ప్రతివాది)**
W/o హనుమారెడ్డి
2) భీమనాదం వెంకట నరసమ్మ **(7వ ప్రతివాది)**
W/o లేటు హనుమా రెడ్డి
5 మరియు 7వ ప్రతివాదులు
R/o కొండమూరు (గ్రామం) జె. పంగులూరు (మండలం) బాపట్ల (జిల్లా) అద్దంకి డిఎంసి

పై నంబరు దావాలో పైకోర్టు వారు మీకు ఎన్నిసార్లు దావా సమన్లు పంపిననూ తీసుకోకుండా ఇబ్బంది కలుగ చేయుచున్నందున ఈ పేపర్ ప్రకటన ద్వారా మీకు దావా సమనులు జారీ అగునట్లుగా పై కోర్టు వారు ఉత్తర్వులు దయచేసినారు. మీకు ఏమైనా అభ్యంతరములు ఉన్న యెడల పై కోర్టులో తేది 31-12-2024న ఉదయం 10.30 గంటలకు మీరు గానీ, మీ తరుపు వకీలు గానీ హాజరై తెలుపుకొన వలయును లేనియెడల మీ పరోక్షమందు తీర్మానించ బడునని తెలుసుకునేది.

**వాయిదా తేది : 31-12-2024**

**అద్దంకి** ఇట్లు
**తేది :22-12-2024** **నాదెండ్ల హరిబాబు**
**వాది తరపు న్యాయవాది,అద్దంకి**

---

మహారాజశ్రీ ఒంగోలు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు

**O.S.No: 278/2023**

కెనర బ్యాంక్, నెల్లూరు బస్టాండ్ బ్రాంచి, రిప్రజెంటెడ్ బై బ్రాంచి మేనేజరు ఒంగోలు ....వాది

వర్సెస్

గుంజిరెడ్డి అశ్వని కుమార్ రెడ్డి వగైరా ...ప్రతివాదులు.

***To***

**2వ ప్రతివాది**

గంగటి ప్రవీణ్ కుమార్, తండ్రి మురళి, డోర్ నెంబర్:K-57, రెడ్డిచెర్ల, ప్రకాశం జిల్లా, ప్రస్తుతం, M/20, పోలీస్ క్వార్టర్స్, సెయింట్ జెవియర్స్ స్కూల్ ముందు, ఒంగోలు, ప్రకాశం జిల్లా.

వాది దావా పరిహారము రాబట్టుకోను నిమిత్తం పై నెంబరు మీ పై దావా దాఖలు చేయగా మీకు దావా సమన్లు నిమిత్తము తేది: 03-03-2025 న ఉదయం 10 గంటల 30 నిమిషాలు వాయిదా ఉన్నందున మీరు స్వయంగా గాని లేక వకీలు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపగలరు లేని యెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని తెలియజేయడమైనది.

// కోర్టువారి ఉత్తర్వుల మేరకు. //

ఇట్లు
**దండూరి వెంకటేశ్వర్లు**
వాది తరపు న్యాయవాది,
జిల్లా కోర్టు ఆవరణ,
ఒంగోలు, ప్రకాశం జిల్లా.
సెల్ : 9397865123

---

# మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి-బాపట్ల

వ్యాపారాల్లో లాభాపేక్ష, ధనాపేక్ష కారణంగా తూనికలు కొలతల్లో జరుగుతున్న మోసాలు, పదార్థాల నాణ్యతను వినియోగదారులు స్పష్టంగా పరిశీలించుకోవాలని తూనికలు కొలతల ఇన్‌స్పెక్టర్ బి.రాందాస్ తెలిపారు. వినియోగదారుల దినోత్సవం సందర్భంగా తూనికులు, కొలతలలు. వస్తువుల నాణ్యతపై ప్రజలకు మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాందాస్ మాట్లాడుతూ పాలు, నీళ్లు సైతం యథేచ్ఛగా కల్తీ జరుగుతున్న నేపథ్యంలో తూకాల్లో జరుగుతున్న తేడాలు గుర్తించాలన్నారు. కర్షకులు శ్రమించి పండించే పంట దిగుబడులు అమ్మకానికి మార్కెట్ కు తీసుకెళ్తే తూకాల్లో మోసాలు జరగకుండా అవగాహన పెంపొందించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వినియోగ దారులు తదితదరులు పాల్గొన్నారు.

---

మహారాజశ్రీ అద్దంకి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

**O.S. No : 391/2023**

చేబ్రోలు వెంకటేశ్వరరావు ....వాది

Vs

జొన్నలగడ్డ అనంతలక్ష్మి కుమారి @ కుమారి మరికొందరు ...... ప్రతివాదులు

**To**

**D2)** జొన్నలగడ్డ సుధారాణి D/o పేరయ్య,
**D3)** జొన్నలగడ్డ నరేంద్రబాబు S/o పేరయ్య
D2,D3 R/o దైవాలరావూరు ( గ్రామం ) కొరిశపాడు (మండలం) బాపట్ల (జిల్లా)

పై నంబరు దావాని వాది చనిపోయిన పేరయ్య కట్టవలసిన చిట్ బాకీని కట్టి సదరు బాకీని మీవద్ద నుండి వసూలు చేసుకొనుటకు మీపై దావా దాఖలా చేసి మీకు ఎన్ని సార్లు సమన్లు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారని శ్రీయుత కోర్టు వారి ఉత్తర్వుల మేరకు మీరు తేది : 29-01-2025 న ఉదయం 10.30 నుండి సాయంత్రం ఐదు గంటల లోపు పై కోర్టు వారి ఎదుట హాజరై తమ ఆక్షేపణలు తెలుపుకునేది లేనిచో దావాని మీ పరోక్షమందు తీర్మానించబడును.

// శ్రీయుత కోర్టు వారి ఉత్తర్వులతో //

**మురకొండ చంద్రశేఖర్**
**అడ్వకేట్, అద్దంకి.**

---

మహారాజశ్రీ అద్దంకి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

**O.S. No: 248/2022**

Between :

అబ్బరాజు జయ వెంకట అప్పారావు ..... వాది

Vs

చేబ్రోలు రామాంజనేయులు వగైరాలు .... ప్రతివాదులు

**To**

**D3)** పాలేరు అనంతలక్ష్మి
W/o లేటు వెంకటప్పయ్య, స్వగ్రామం రావినూతల, ప్రస్తుత నివాసం, శ్రీనివాస కాలనీ, కర్నూలు రోడ్డు ఒంగోలు టౌన్- 2 ప్రకాశం జిల్లా **(3వ ప్రతివాది)**

పై నెంబరు దావాను వాది దావా పరిహారములు పొందు నిమిత్తం దాఖలు చేసి ఉన్నారు. సదరు దావాలో 3వ ప్రతివాది యై మీరు ఇందును గూర్చి మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు మరియు I.A.No: 1631/2022 నంబరున పిటిషనర్/ వాది దాఖలు చేసిన ORDER 39 1and 2 RULE 34 (2) C.P.C ప్రకారం దాఖలు చేసిన టెంపరరీ ఇంజక్షన్ పిటిషన్ లో రెస్పాండెంటు నెంబరు 3 గా చూపబడిన మీకు అటులనే I.A.No 1632/2022 నంబరున పిటిషనర్/ వాది దాఖలు చేసిన ORDER 26 RULE 9 And 10 మరియు sec151 C.P.C ప్రకారం దాఖలు చేసిన కమిషనర్ అపాయింట్మెంట్ పిటీషన్ లో మూడవ రెస్పాండెంట్ గా చూపబడిన మీకు ఈ విషయమై కూడా ఎన్నిసార్లు కోర్టు ద్వారా నోటీసులు పంపినప్పటికీ తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ పత్రిక ప్రకటన ద్వారా మీకు దావా సమనులు మరియు పై నెంబరు పిటిషన్లలో మూడవ రెస్పాండెంట్ గా చూపబడిన మూడవ ప్రతివాది అయిన మీకు సదరు పిటిషన్ల నందు నోటీసులు జారీ చేయవలసినదిగా శ్రీ కోర్టు వారు ఉత్తర్వులు ఇచ్చి ఉన్నారు. ఇందు నిమిత్తమై మీకు ఏమైనా అభ్యంతరములు ఉన్న యెడల 29-01-2025వ తేది ఉదయం 10.30.ని.లకు పైకోర్టు వారి ఎదుట స్వయముగా గానీ, వకీల్ ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొన వలెను. లేనియెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించ బడునని ఇందుమూలకముగా తెలియజేయడమైనది

// శ్రీ కోర్టు వారి అనుమతితో //

**అద్దంకి** ఇట్లు
**23-12-2024** **పంచాగ్నుల రమేష్**
**వాది / పిటిషనరు తరుపు అడ్వకేట్**
**అద్దంకి బాపట్ల జిల్లా.**
సెల్ : **9948788290**

---

**GENERAL NOTICE**
**IN THE COURT OF THE ADDITIONAL SENIOR CIVIL JUDGE TENALI**
**I.P. No. 42 / 2024**

Between
Balabadra Venkateswarlu S/o Late Deva Narayana Murthy, Tenali ... Petitioner / Debtor

And

1. Ramakoti Chinni S/o Nagaiah, Perala
2. Grandhi Sarvesh Kumar Teja S/o Satya Narayana, Ongolu
3. Anna Srinivasa Rao S/o Not Known, Guntur.
4. Kota Venkata Naga Madan Kumar S/o Venkateswara rao, Vijayawada.
5. Burla Venkata Subba Rao S/o Kotaiah, Pittuvaripalem.
6. Bathula Sambasiva Rao S/o Narayana,Chirala.
7. Atina Anjaneyulu S/o Venkateswarlu, Papaya palem.
8. Tavva Suresh Babu S/o T. Kanna Koteswara Rao,Chirala.
9. Nakkala Naga ajaneyulu, S/o Achiyya, Gavinivaripalem.
10. Degala Suribabu S/o Nageswara Rao,Peddapalem.
11. Chintalapudi Siva Subramanyam, Not known, Chirala.
12. G.Venkata Narayana Rao, S/o G. Rama Swami Gupta, Perala.
13. Pittu Venkatrao s/o kotiswara rao,Pittuvaripalem.
14. Tatikonda Yeeswara Venugopala Swamy S/o Venkateswarlu, chirala.
15. Yallanki Omkaram S/o Not known, chirala.
16. Ch.Srinivas Rao S/o Ch. Subba rao, Chirala.
17. Chebrolu Adiseshu S/o Adaiah, Chirala.
18. Gurram Venkata Subba Rao S/o G.Venkateswara Rao, Vijayawada.
19. Pulibandla Srinivsa Rao, Peda Sambaiah Chilakaluripet.
20. Somisetty Satish Kumar S/o Yedukondalu, Guntur.
21. Vijayambica Enterprises Vijayawada C/o Gollapudi, Vijayawada.
22. Poojitha Traders, C/oBhavanipuram,Vijayawada.
23. Maheswari Dall Mill C/o Bhavanipuram, Vijayawada.
24. S.L.S.Traders. C/o Museum road, Vijayawada.
25. Kasula Anjana Kumari W/o Not Known, Vijayawada.
26. D.Konda Reddy S/O D. Venkata Reddy, Vijayawada.
27. Lingamallu Koteswara Rao S/o Venkateswarlu,Perala.
28. G.Venkata Rama Rao S/o G. Mohan Rao Vijayawada.
29. Muvvala Vijay S/o Srinivasa Rao, Vijayawada.
30. Bachanaboyina SubbaRao S/o Peda PothuRaju, Perala.
31. Namburu Venkata Ravi Kumar N.Vara Prasad Rao, Tenali.
32. Chintalapudi Adi Seshu S/o Naga Venkata SubbaRao, Perala.
33. Undavalli Srinivasa Rao S/o Jaganadam Rao, Perala.
34. G.Sambaiah S/ G. Chinna Rayalu, Gavinivari palem.
35. Madupalli NVGK Prasad S/o Lakshmi Narayana Murthi, Agiripalli
36. Chitturi Venkata Subba Rao S/o Bala Koteswara Rao, Vijayawada.
37. Anna Subba Rao S/o G.Subbarao, Vijayawada.
38. Ravuri Deepak, S/o Not known, Vijayawada.
39. Bachu Rama Brahmmamu S/o Not known, Vijayawada.
40. Chandaluri Bhapanaiah & Co C/o Golapudi Vijayawada.
41. Lakshmi Traders C/o Gopalareddy Street, Tenali.
42. Pendyala Subbarao S/o Not known, Tenali.
43. Jakka Krishna S/o Nageswara Rao, Tenali.
44. Karnamarlapudi Mukesh S/o Pedaramudu, Tenali.
45. D.V.L. Ganapathi Rao, S/o Not Known, Tenali.
46. Tunuguntla Jagadeesh S/o Nagendram, Tenali.
47.Bobba Raveendra S/o Not Known, Tenali
48. Desu Keerthi Chandra S/o Samba siva rao, Epuru.
49. Chebrolu Venkata Rama Krishna S/o Venkateswarlu, Tenali.
50. Cholamandalam Fin Corp C/o Santhi Plaza, Vijayawada.
51. Landing Kart Finance C/o Vaishnavi tech Park, Bengaluru.
52. Poonawala Finance C/o Benz Ceircle, Vijayawada.
53. Ashu Finance Ltd C/o Aavishkar Group, Vijayawada.
54. Bajaj Finserv Service Clo Brodipet, Guntur.

... Respondents / Creditors

పై నెంబరు ఐ.పి.లో పిటీషనరు తనను ఇన్సాల్వెంట్ డిక్లేర్ చేయమని కోరుచూ పిటీషను దాఖలు చేయగా, సదరు పిటీషనుపై ఎవరికైనా అభ్యంతరములు వుంటే తెలుపుకోమని శ్రీ కోర్టువారు జనరల్ నోటీసుకు ఆర్డరు వేస్తూ మీ హాజరు నిమిత్తము ది. 6-1-2025వ తేదీకి వాయిదా వేసి యున్నారు. సదరు వాయిదారోజు ఉదయం 10-30 ని॥లకు మీరు స్వయంగా గాని, మీ తరపు న్యాయవాది ద్వారా గాని శ్రీ కోర్టు వారి యెదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల సదరు పిటీషన్ను మీ పరోక్షమున విచారించి, తీర్మానించబడునని యావన్మందికి తెలియచేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో)

వాయిదా :: 6-1-2025

శ్రీనివాస్ వి.
**పిటీషనర్ తరపు అడ్వకేట్, తెనాలి**
సెల్ నెం. **9704662630**

# 'గుప్త నిధుల' ముఠా అరెస్ట్

## వివరాలు వెల్లడించిన డిఎస్‌పి నాగరాజు

మాట్లాడుతున్న డిఎస్‌పి నాగరాజు

**ప్రజాశక్తి-మార్కాపురం**

గుప్త నిధులున్నాయని, పెట్టుబడికి పదింతలు రెట్టింపు ఆదాయం లభిస్తుందని ఆశలు కల్పించి, రూ.లక్షల్లో దండుకుంటున్న ఆరుగురు ముఠా సభ్యులను పోలీసులు మంగళవారం అరెస్ట్ చేశారు. అనంతరం మార్కాపురం కోర్టులో హాజరుపర్చగా రిమాండ్ విధించారు. అంతకు ముందు స్థానిక డిఎస్‌పి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మార్కాపురం డిఎస్‌పి డాక్టర్ యు.నాగరాజు వివరాలు వెల్లడించారు. ఓ కార్యాలయంలో పనిచేస్తున్న సుబ్రమణ్యం అనే వ్యక్తితో పాటు కొందరు ముఠాగా ఏర్పడ్డారు. వీరిలో ఒడిసాకు చెందిన రవి, ఝాన్సీ కూడా ఉన్నారు. పెద్దారవీడు మండలంలోని కలనూతల గ్రామానికి చెందిన నడిపయ్య, వెంకటరావులు కూడా ముఠాలో ఉన్నారు. గుప్తుల నిధులు ఉన్నాయని, పెద్ద మొత్తంలో బంగారం దొరుకుతుందని కొన్ని వీడియోలు సైతం చూపించి కొందరిని వలలో వేసుకున్నారు. వీరి మోసాలు రాష్ట్ర సరిహద్దులు కూడా దాటాయి. కోటిరెడ్డి, బ్రహ్మయ్య, శ్రీనివాసులును కూడా నమ్మించి గుప్త నిధులు వెలికితీస్తే మన జీవితాలు బాగుపడతాయని నమ్మించారు. వారితో రూ.6 నుంచి రూ.7 లక్షల వరకు ఫోన్‌పే ద్వారా పైకం తీసుకున్నారు. 30 నుంచి 40 మంది కూలీలతో తవ్వకాలు చేపట్టేందుకు సిద్ధమయ్యారు. ఈ లోగా పోలీసులకు సమాచారం రావడంతో సిఐ పి.సుబ్బారావు, ఇతర ఎస్‌ఐలను రంగంలోకి దించారు. చాకచక్యంగా గుప్త నిధుల తవ్వకాలకు సిద్ధంగా ఉన్న ఆరుగురు ముఠా సభ్యులను పట్టుకుని అరెస్ట్ చేశారు. ఎక్కడా ఎలాంటి గుప్త నిధులు ఉండవని, ఇలాంటి మోసగాళ్లు ఆశలు కల్పిస్తారని, వారిని నమ్మిన వారంతా నట్టేటా మునిగారన్నారని డీఎస్పీ తెలిపారు. ప్రజలు మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని డిఎస్‌పి నాగరాజు విజ్ఞప్తి చేశారు. విలేకరుల సమావేశంలో మార్కాపురం సిఐ పి.సుబ్బారావు, టూ టౌన్ ఎస్‌ఐ డాక్టర్ రాజమోహన్‌రావులు పాల్గొన్నారు.

విద్యార్థిని అభినందిస్తున్న మంత్రి డాక్టర్ స్వామి

## తైక్వాండో విజేతకు మంత్రి అభినందనలు

**ప్రజాశక్తి-శింగరాయకొండ**

తైక్వాండో పోటీల్లో జాతీయ స్థాయిలో గోల్డ్ మెడల్ సాధించిన స్మార్ట్‌జెన్ విద్యార్థిని లింగారెడ్డి లీలామైత్రి అభినందనీయురాలని మంత్రి స్వామి అన్నారు. మంగళవారం ఈమెను మంత్రి స్వామి అభినందించారు. ఢిల్లీలో జరిగిన 27వ నేషనల్ తైక్వాండో ఛాంపియన్ షిప్ కాంపిటీషన్స్‌లో శింగరాయకొండలోని స్మార్ట్‌జెన్ జూనియర్ కళాశాల జూనియర్ ఇంటర్ విద్యార్థిని లింగారెడ్డి లీలామైత్రి (బ్లాక్ బెల్ట్ 2వాడాన్) గోల్డ్ మెడల్ సాధించింది. ఈ సందర్భంగా మంత్రి స్వామి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో చదువుతున్న విద్యార్థులు జాతీయస్థాయిలో అవార్డులు సాధించడం ఎంతో అభినందించదగిన విషయం అన్నారు. విద్యార్థుల క్రీడలకు ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని వివరించారు. ఢిల్లీలో జరిగిన కాంపిటీషన్స్‌లో భారతదేశం స్థాయిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ప్రథమ స్థానంలో నిలిపినందుకు అభినందిస్తూ మంచి భవిష్యత్తును పొందగలవని ఆశాభావం వ్యక్తపరచారు. అనంతరం స్మార్ట్‌జెన్ జూనియర్ కళాశాలలో జరిగిన అభినందన సభలో కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ గీతారాణి మాట్లాడుతూ తను ఇప్పటివరకు 20 నేషనల్ మరియు సెవెన్ స్టేట్ కాంపిటీషన్స్‌లో పాల్గొనగా మొత్తం 26 గోల్డ్ మెడల్స్ ఒక సిల్వర్ మెడల్ సాధించడం జరిగిందన్నారు. పట్టుదల ఉంటే ఏదైనా సాధ్యమే అనే దానికి లీలా మైత్రి చక్కని ఉదాహరణ అని ఆమె పేర్కొన్నారు. విద్యార్థినిని కళాశాల చైర్మన్ పి.శ్రీనివాసరావు, యాజమాన్యం, మరియు అధ్యాపక బృందం ఘనంగా సన్మానించారు. సన్మాన గ్రహీత లీలామైత్రి మాట్లాడుతూ మా అమ్మానాన్నల ప్రోత్సాహం నాలో పట్టుదలను పెంచిందని, అలాగే నా గురువుగారైన తైక్వాండో ఇండియా ప్రెసిడెంట్ మరియు 8వా డాన్ ఉన్నం మారుతీ ప్రసాద్ శిక్షణలే నా విజయాలకు ఎంతో దోహదం చేశాయన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నాగేశ్వరరావు, శివ, ప్రసాద్, వెంకట్రావు, పల్లవి, శివ, మహిమ, రాధా, డేవిడ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

లీలామైత్రిని సన్మానిస్తున్న కరస్పాండెంట్ డాక్టర్ గీతా రాణి

# నాటుసారాతో జీవితాలు నాశనం

అవగాహన కల్పిస్తున్న ఎక్సైజ్ అధికారులు

**ప్రజాశక్తి-పుల్లలచెరువు**

నాటుసారాతో జీవితాలను నాశనం చేసుకోవద్దని జిల్లా ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ నరహరి అన్నారు. మంగళవారం మండలంలోని మెట్టబోడుతాండా, సుద్ధకురవతాండాలలో నాటుసారాపై జిల్లా అధికారుల ఆదేశాలతో దాడులు నిర్వహిస్తున్నట్టు యర్రగొండపాలెం ఎక్సైజ్ సీఐ శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ అధికారులు మాట్లాడుతూ తాండాలలో నాటుసారా కాయటం, అమ్మకాలు చేయకూడదని, అలా చేస్తే తాండాలో పెద్దల మాటకు కట్టుబడి లక్ష రూపాయలు జరిమానా చెల్లించాల్సి వస్తుందని హెచ్చరించారు. నాటు సారా వలన జీవితాలు అతలాకుతలం అవుతాయని చెప్పారు. ప్రభుత్వం నిర్దేశించిన బాటలో పయనించాలని అన్నారు. నాటుసారా తయారీ, గంజాయి లాంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేయడం నేరమని, మండలంలోని ప్రతి గ్రామం సుద్ధకురువ తాండాను ఆదర్శంగా తీసుకొని ముందుకు రావాలని ఆకాంక్షించారు. గ్రామాలలో ఎక్కడైనా నాటుసారా తయారీ అమ్మకాలు చేయడం వంటి సమాచారం ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. చెప్పిన వారి పేరు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఈ దాడుల్లో స్క్వాడ్ సీఐ భాష, ఎస్సై కష్ణారావు, సిబ్బంది పాల్గొన్నారు.

'మేలుకొలుపు' పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ఎంపి మాగుంట, ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు

**వినియోగదారులు తప్పనిసరిగా**

# బిల్లులు తీసుకోవాలి

## సంయుక్త కలెక్టర్ గోపాలకృష్ణ

## ఘనంగా జాతీయ వినియోగదారుల దినోత్సవం

**ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్**

వినియోగదారులు ఏ వస్తువునైనా కొనుగోలు చేసేటప్పుడు వాటి లైసెన్స్, గడువు తేదీ, ఎంఆర్‌పి చూసుకొని తప్పనిసరిగా బిల్లు తీసుకోవాలని సంయుక్త కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ సూచించారు. స్థానిక ప్రజా విజ్ఞప్తుల పరిష్కార వేదిక సమావేశ మందిరంలో మంగళవారం వినియోగదారుల సమాఖ్య ప్రతినిధులతో కలసి జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న జెసి మాట్లాడుతూ ప్రస్తుతం వినియోగదారుడు ఏ విధంగా నష్టపోతున్నారో తెలియజేసి తగిన సూచనలు చేశారు. ప్రతి ఒక్కరూ వినియోగదారులేనని, వినియోగదారుని రక్షణ చట్టాలు, వాటి అమలు చేసే విధానంపై అవగాహన ఉండాలన్నారు. వినియోగదారుల సంఘాల ద్వారా అవగాహన కార్యక్రమాలు చేపట్టి ప్రతి వినియోగదారునికి చైతన్యం కలిగించాలని సూచించారు. జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లాలో పాఠశాల, కళాశాల విద్యార్థులకు నిర్వహించిన వక్తృత్వ, వ్యాస రచన పోటీలలో గెలుపొందిన విజేతలకు నగదు బహుమతులు అందజేశారు. జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని 'మేలుకొలుపు' పుస్తకాన్ని ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసుల రెడ్డి, ఒంగోలు శాసనసభ సభ్యులు దామచర్ల జనార్ధన రావు ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి డాక్టర్ ఎస్.శ్రీనివాసరావు, జిల్లా విద్యా శాఖాధికారి ఏ.కిరణ్‌కుమార్, ఆర్టీసి ఆర్‌ఎం బి.సుధాకర్, సివిల్ సప్లైస్ జిల్లా మేనేజర్, డ్రగ్ ఇన్‌స్పెక్టర్, వినియోగదారుల సమాఖ్య ప్రతినిధులు పాల్గొన్నారు.

మృతి చెందిన వెంకటేశ్వర్లు

## స్కూల్ బస్సు ఢీకొని వ్యక్తి మృతి

**ప్రజాశక్తి-పెద్దదోర్నాల**

స్కూల్ బస్సు ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన పెద్దదోర్నాలలోని భ్రమరాంబ చెంచు కాలనీ సమీపంలో మంగళవారం జరిగింది. బాధితుల కథనం ప్రకారం.. పెద్దదోర్నాలలోని ఇండియన్ పబ్లిక్ స్కూల్‌కు చెందిన స్కూల్ బస్సు బొమ్మలాపురం వచ్చి విద్యార్థులను ఎక్కించుకొని పెద్దదోర్నాల వైపు వెళ్తోంది. అయితే బొమ్మలాపురానికి చెందిన గుమ్మా వెంకటేశ్వర్లు (55) మోటారు సైకిల్‌పై పొలం నుంచి బొమ్మలాపురం వెళ్తున్నాడు. సరిగ్గా భ్రమరాంబ చెంచు కాలనీ సమీపంలోని మూలమలుపు వద్దకు వచ్చే సరికి మోటారు సైకిల్, స్కూల్ బస్సులు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో గుమ్మా వెంకటేశ్వర్లు అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ముత్తరాసుపల్లె ఘర్షణలో 33 మందిపై కేసు నమోదు

**ప్రజాశక్తి-కొమరోలు**

కొమరోలు మండలంలోని ముత్తరాజపల్లి ఘర్షణలో ఇరు వర్గాల ఫిర్యాదులపై 33 మందిపై కేసు నమోదు చేసినట్లు కొమరోలు ఎస్ఐ ఎం.వెంకటేశ్వర్లు నాయక్ తెలిపారు. కొమరోలు పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ వివరాలు వెల్లడించారు. మండలంలోని తాటిచెర్ల పంచాయతీ ముత్తరాసుపల్లె గ్రామంలో ఆదివారం గుమ్మల గోపి పొలం నుంచి నిర్మాణంలో ఉన్న సిమెంట్ రోడ్డు మీదుగా తన ట్రాక్టర్‌తో తిరిగి వస్తుండగా ప్రత్యర్థి వర్గానికి చెందిన వ్యక్తి మోటార్ బైక్‌ను అడ్డంగా ఉంది. బైకును తొలగించాలని కోరగా అతనితోపాటు కొందరు గోపిపై రాళ్లతో దాడికి పాల్పడ్డారు. ఈ సందర్భంగా టీడీపీ, వైసీపికి చెందిన కార్యకర్తలు పరస్పరం రాళ్ల దాడులు చేసుకున్నారు. ఆ ఘర్షణలో వైసీపీకి చెందిన గుమ్మల గోపి, చిన్న శేఖర్, అతని భార్య లక్ష్మి బంధువులు మహాలక్ష్మిలకు గాయాలయ్యాయి. వైసిపి కార్యకర్తలు చేసిన దాడిలో తెలుగుదేశం పార్టీకి చెందిన వెంకటేశ్వర్లు, అతని భార్య మహేశ్వరికి తదితరులకు గాయాలయ్యాయి. గాయపడిన ఇరువర్గాల వారిని 108 వాహనంలో గిద్దలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. క్షతగాత్రుల నుంచి సమాచారం రికార్డు చేశారు. వైసీపీ వారు ఇచ్చిన ఫిర్యాదు మేరకు టిడిపికి చెందిన వెంకటేశ్వర్లుతో పాటు మరో 13 మందిపై కేసు నమోదు చేశామని, అలాగే వెంకటేశ్వర్లు ఫిర్యాదు మేరకు వైసిపికి చెందిన గుమ్మల గోపితో పాటు 19 మందిపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వెంకటేశ్వర్లు నాయక్ తెలిపారు.

## నేడు పోతుల చెంచయ్య వర్ధంతి

**ప్రజాశక్తి-టంగుటూరు**

పోతుల చెంచయ్య (ఫైల్)

జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ కీర్తిశేషులు పోతుల చెంచెయ్య 28వ వర్ధంతి టంగుటూరులోని మాజీ ఎమ్మెల్యే పోతుల రామారావు స్వగృహంలో ఉదయం 8 గంటలకు జరుగుతుందని టంగుటూరు మండల పరిషత్తు మాజీ ఉపాధ్యక్షులు పోతుల నరసింహారావు తెలిపారు. మంగళవారం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ఈ వర్ధంతి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, రాష్ట్ర మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ హాజరవుతున్నట్లు తెలిపారు. అతిథిల చేతులు మీదుగా పలు సేవా కార్యక్రమాలు జరుగుతాయని పోతుల నరశింహారావు తెలిపారు. టంగుటూరు పురం సెంటర్, బస్‌స్టాండ్ సెంటర్, బాపూజీ కాలనీలోని పోతుల చెంచయ్య విగ్రహాలకు పూలమాలతో నివాళులు అర్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ వర్ధంతి కార్యక్రమానికి అందరూ ఆహ్వానితులే అన్నారు. ఈ సమావేశంలో పోతుల రాజేంద్ర ప్రసాద్, టీడీపి నాయకులు చిడిపోతు కోటేశ్వరరావు, కామినేని కోటేశ్వరరావు, చదలవాడ వేణు, చిడిపోతు లక్ష్మయ్య, కసుకుర్తి శ్రీధర్ పాల్గొన్నారు.

# అమిత్‌షా రాజీనామా చేయాలి

మాట్లాడుతున్న పరంజ్యోతి

**ప్రజాశక్తి-బాపట్ల**

రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంమంత్రి రాజీనామా చేయాలని బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బక్క పరంజ్యోతి డిమాండ్ చేశారు. అంబేద్కర్ పట్ల అమిత్ షా చేసిన వ్యాఖ్యలకు నిరసనగా బహుజన సమాజ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ సర్కిల్ వద్ద మంగళవారం నిరసన తెలిపారు. బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కాగిత కోటేశ్వరరావు అధ్యక్షతన ఈ కార్యక్రమానిన నిర్వహించారు. ఈ సందర్భంగా పరంజ్యోతి మాట్లాడుతూ అంబేద్కర్‌పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన అమిత్ షా వెంటనే రాజీనామా చేసి దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి మనువాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలనే కుట్రలో భాగమే అంబేద్కర్‌పై అమిత్ షా అనుచిత వ్యాఖ్యలు చేసినట్లు ఆయన విమర్శించారు. అనంతరం జిల్లా కలెక్టర్ వెంకట మురళీకి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి డొక్కా జగన్ మోహనరావు, చిర్ర భగత్‌సింగ్ , చిట్టి మాల సంగీతరావు, పొంగులూరు వెంకయ్య , చీరాల, రేపల్లె, బాపట్ల నియోజకవర్గ బాధ్యులు కాటి మార్క్, గొర్రెపాటి రవికుమార్, డొక్కా శీను బాబు, గుదే రాజారావు, గడ్డం ఏలియా, ర్యూన్నీ, బహుజన సమాజ్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రశంసా పత్రం అందజేస్తున్న మంత్రి నాదెండ్ల మనోహర్

## విద్యార్థులకు అభినందనలు

**ప్రజాశక్తి- బాపట్ల**

వినియోగదారుల దినోత్సవం-2024ను పురస్కరించు కుని రాష్ట్రస్థాయిలో కళాశాల, పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన,వక్తృత్వ పోటీలు నిర్వహించారు. కళాశాల విభాగంగా నిర్వహించిన పోటీల్లో చీరాల ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల, విద్యార్థిని ఐ.ఈశ్వరి వ్యాసరచనలో రాష్ట్రస్థాయిలో ద్వితీయ స్థానం సాధించినట్లు డిఇఒ ఎస్. పురుషోత్తం తెలిపారు. పాఠశాల విభాగంలో జె పంగు లూరు మండలం కొండ మంజులూరు ఎస్ ఆర్‌జెఆర్‌వై హైస్కూల్ విద్యార్థి కె.జాన్ బాబు తతీయ స్థానంలో నిలిచి నట్లు ఆయన తెలిపారు. విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర పౌర సరఫరా శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ విజేతలకు నగదుబహుమతి, ప్రశంసా పత్రాలు అందజేసినట్లు తెలిపారు. విజేతలను ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి ఎర్రయ్య , జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. పురుషోత్తం ,జిల్లా ప్రజా పంపిణీ వ్యవస్థ అధికారి విలియమ్స్ , జిల్లా సైన్స్ అధికారి మహమ్మద్ సాదిక్ అభినందించారు.

ప్రజాశక్తి క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కొండయ్య

## ప్రజాశక్తి క్యాలెండర్ ఆవిష్కరణ

**ప్రజాశక్తి - చీరాల**

పత్రికా రంగంలో ప్రజాశక్తిది ప్రత్యేక స్థానమని చీరాల ఎమ్మెల్యే మద్దలూరు మాలకొండయ్య తెలిపారు.ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రజాశక్తి నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎమ్మెల్యే మంగళవారం ఆవిష్కరించారు. తొలుత క్రిస్మస్ మరియు నూతన సంవత్సరం పురస్కరించుకొని ప్రజాశక్తి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేక్ ను ఎమ్మెల్యే కటింగ్ ప్రజాశక్తి సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రజాశక్తి నూతన సంవత్సర క్యాలెండర్‌ను టిడిపి నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రజాశక్తి విలేకరి బెజ్జం మణికుమార్, టిడిపి నాయకులు గుద్దంటి చంద్రమౌళి, గంజి పురుషోత్తం, రామకష్ణ, వినయ్‌కుమార్, తేజ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఏలూరి క్రిస్మస్ శుభాకాంక్షలు

**ప్రజాశక్తి- పర్చూరు**

ప్రేమ,దయ, శాంతికి ఏసుక్రీస్తు మార్గదర్శి అని ప్రభువు చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తెలిపారు. క్రిస్మస్ పర్వదినం సందర్భంగా క్రైస్తవ సోదరులకు ఎమ్మెల్యే ఏలూరి శుభాకాంక్షలు తెలిపారు. కరుణ, ప్రేమ, క్షమ, సహనం, దాతత్వం, త్యాగం మానవాళికి క్రీస్తు అందించిన మహోన్నత సందేశాలన్నారు. క్రీస్తు బోధనలు మానవులను సన్మార్గంలో నడిపిస్తాయని పేర్కొన్నారు. క్రీస్తు బోధనలు అందరికీ అనుసరణీయమన్నారు.

## ఎమ్మెల్యే వేగేశన క్రిస్మస్ శుభాకాంక్షలు

**ప్రజాశక్తి-బాపట్ల**

క్రిస్మస్ పండగను ప్రజలు ఆనంద ఉత్సాహాలతో నిర్వహించుకోవాలని బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ ఆకాంక్షించారు. నియోజక వర్గ ప్రజలకు ఎమ్మెల్యే నరేంద్ర వర్మ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. క్రిస్మస్ పండుగ సందర్భంగా అందరికీ శాంతి, సౌభాగ్యాలు చేకూరాలని ఆయన ఆకాంక్షించారు.

మాట్లాడుతున్న పీడీ విజయలక్ష్మి

## ఉపాధి పనులపై సామాజిక తనిఖీ ప్రజావేదిక

**ప్రజాశక్తి-చెరుకుపల్లి**

మండల పరిధిలోని పలు గ్రామాల్లో 2023-24 ఆర్థిక సంవత్సరాల్లో నిర్వహించిన ఉపాధి పనులపై సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద ప్రాజెక్టు డైరెక్టర్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మహబూబ్ సుభాని మాట్లాడుతూ మండల పరిధిలోని 16 గ్రామ పంచాయతీలలో రూ.7.90 కోట్లతో ఉపాధి పనులు చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వివిధ పనులపై వచ్చిన రిమార్కులను అధికారులు పరిశీలించి తగిన చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఎఇ ఫిరోజ్, ఇంజనీరింగ్ సిబ్బంది ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

## అరటి పండ్లు పంపిణీ

**ప్రజాశక్తి బాపట్ల**

క్రిస్మస్ పండుగ సందర్భంగా బాపట్ల మాజీ ఎమ్మెల్యే కోన రఘుపతి సౌజన్యంతో వైసిపి నాయకులు చర్చిలకు అరటి పండ్లు మంగళవారం పంపిణీ చేశారు. నియోజకవర్గంలోని అన్ని చర్చిలకు అరటి పండ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు కోకిలగడ్డ చెంచయ్య, పట్టణ అధ్యక్షుడు యర్రయ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గవిని కష్ణమూర్తి, జోగి రాజా, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇంటర్ యూనివర్సిటీ ఖోఖో పోటీలకు ఎంపిక

**ప్రజాశక్తి-వేటపాలెం**

జెఎన్‌టియు కాకినాడ తరపున ఇంటర్ యూనివర్సిటీ ఖోఖో జట్టుకు సెయింట్ ఆన్స్ ఇంజినీరింగ్ కళాశాల ఎంటెక్ చదువుతున్న శ్రీనివాస్ అనే విద్యార్థి ఎంపికైనట్లు కళాశాల సెక్రటరీ వనమా రామ కష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఇటీవల విజయవాడలో నిర్వహించిన జెఎన్‌టియు కాకినాడ యూనివర్సిటీ ఖోఖో జట్టు ఎంపికల్లో శ్రీనివాస్ పాల్గొని యునివర్సిటీ జట్టుకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ కె. జగదీష్ బాబు తెలిపారు. తమిళనాడు లోని సెంట్రల్ యూనివర్సిటీలో నిర్వహిస్తున్న సౌత్‌జోన్ ఇంటర్ యూనివర్సిటీ ఖోఖో పోటీల్లో జెఎన్‌టియు కాకినాడ తరపున

శ్రీనివాస్ పాల్గొనున్నట్లు కళాశాల వ్యాయామ ఉపాధ్యాయుడు అన్నం శ్రీనివాస రావు తెలిపారు. సౌత్‌జోన్ ఖోఖో ఇంటర్ యూనివర్సిటీ పోటీలకు ఎంపికైన శ్రీనివాస్‌ను కళాశాల సెక్రటరీ వనమా రామకష్ణారావు, కరస్పాం డెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు, వివిధ విభాగాధిపతులు అంభినందించారు.

## మోదుకూరి జాన్సన్‌కు నివాళి

**ప్రజాశక్తి బాపట్ల**

తెలుగు నాటక రంగంలో రచయిత మోదుకూరి జాన్సన్ నూతన వరవడిని సష్టించినట్లు ప్రజాకవి డాక్టర్ ఎస్.శ్రీనివాస్ తెలిపారు. స్థానిక జమేదారు పేటలోని సాహితీ భారతి కార్యాలయంలో మోతుకూరి జాన్సన్ 36వ వర్ధంతి సాహితీ భారతి ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా జాన్సన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ లర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ జాన్సన్ రచించిన నటనాలయం నాటకం తెలుగునాటక రంగంలోనే ఒక కొత్త ప్రయోగానికి తెరతీసిందన్నారు. నటనా లయం, హదయాలయం, దేవాలయం, సిలువ భారం అనే నాటకాలు తో పాటు డొక్కాభిషేకం నవలను, 'కాకి' అనే కావ్యం జాన్సన్ కలం నుంచి జాలువారిందేనన్నారు. సాహితీ భారతి అధ్యక్షుడు రావూరి నరసింహా వర్మ మాట్లాడుతూ కదిలింది కరుణ రథం ,మన

నివాళులర్పిస్తున్న నాయకులు

జన్మభూమి బంగారు భూమి, స్వాగతం దొరా సుస్వాగతం లాంటి సమాజ హితాన్ని కోరే అద్భుత గీతాలను జాన్సన్ రచించారన్నారు. మరో ప్రపంచం ,మానవుడు దానవుడు ,కరుణామయుడు ,ఆంధ్ర కేసరి లాంటి చిత్రాలకు అద్భుతమైన సంభాషణలు సమకూర్చారన్నారు. ఈ కార్యక్రమంలో సాహితీ భారతి కోశాధికారి ఆదం షఫీ.ఎన్.కృష్ణ, ఎం.జాకబ్, కస్తూరి శ్రీనివాసరావు, బొడ్డుపల్లి శ్రీరామచంద్రమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## పశువైద్యాధికారిని నియమిస్తాం

**ప్రజాశక్తి - పంగులూరు**

**ప్రజాశక్తి కథనానికి స్పందన**

వైద్యుడు లేక.. వైద్యం అందక అనే శీర్షికతో ఈనెల 19న ప్రజాశక్తి దినపత్రికలో ఓ కథనం ప్రచురితమైంది.ఈ కథనం జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్ బి. వేణుగోపాల్ స్పందించాడు. పంగులూరు పశు వైద్యశాలకు పర్మినెంట్ వైద్యుడి నియమించాలని ఉన్నతాధికారులను కోరినట్లు ఆయన తెలిపారు. ఉన్నతాధికారుల కృషితో త్వరలో పంగులూరు పశువైద్యశాలకు పర్మినెంట్ పశువైద్యుడిని నియమించనున్నట్లు ఆయన తెలిపారు.

### రాష్ట్ర స్థాయి వక్తృత్వ పోటీల్లో

## కొండమంజులూరు విద్యార్థికి తృతీయ స్థానం

ప్రజాశక్తి -పంగులూరు.

జాతీయ వినియోగదారుల దినోత్సవం-2024ను పురస్కరించుకొని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వినియోగదారుల వ్యవహారాలు ఆహార మరియు పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి వక్తృత్వ పోటీల్లో పంగులూరు మండలం కొండమంజులూరు విద్యార్థికి తృతీయ బహుమతి లభించింది. విజయవాడలోని తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో మంగళవారం రాష్ట్రస్థాయిలో పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో కొండమంజులూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్న విద్యార్థి కప్పెర జాను బాబు తెలుగు మీడియంలో మూడోబహుమతి సాధించాడు. రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్ చేతుల మీదుగా జాను బాబు పతకం, మూడు వేల నగదు బహుమతిని అందుకున్నాడు. రాష్ట్రస్థాయిలో మూడో బహుమతి సాధించిన జానుబాబుకు బాపట్ల జిల్లా విద్యాశాఖ అధికారి పురుషోత్తం, జిల్లా సైన్స్ అధికారి సాధిక్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఇమ్మడిశెట్టి అనిత, ఉపాధ్యాయులు, ఎస్ఎంసి కమిటీ అధ్యక్షుడు గోలి సంధ్య, ఉపాధ్యక్షులు రావుల వెంకట నరసింహారావు, గ్రామ పెద్దలు చింతల సహదేవుడు, దాత నాగేశ్వరావు అభినందనలు తెలిపారు.

## చెరువుగూడెంలో సౌకర్యాలు కల్పిస్తాం

### ఐటిడిఎ పీవో కె వెంకట శివప్రసాద్

ప్రజాశక్తి కథనానికి స్పందన

**ప్రజాశక్తి-యర్రగొండపాలెం**

యర్రగొండపాలెం మండలంలోని చెరువుగూడెంకు సౌకర్యాలు కల్పిస్తామని ఐటిడిఏ పీవో కె వెంకట శివ ప్రసాద్ తెలిపారు. ప్రజాశక్తి దినపత్రికలో ఈనెల 23వ తేదిన 'సమస్యల వలయంలో చెరువుగూడెం గిరిజనులు' అనే శీర్షికతో వార్త ప్రచురితమైంది. దానికి స్పందించిన కె వెంకట శివప్రసాద్ మాట్లాడుతూ గతంలో ఎన్ఐసి సర్వర్ రాక ముందు ఉపాధి పనులు మ్యానువల్ పద్ధతిలో జరిగేవన్నారు. చెంచు గిరిజనులకు సగం పేమెంట్ అడ్వాన్స్ రూపంలో ఇచ్చేవారన్నారు. ప్రస్తుతం డిబిటి పద్ధతిలో బ్యాంక్ అకౌంట్‌లకు ఉపాధి వేతనం జమ అవుతుందన్నారు. ఆర్వోఎఫ్ఆర్ భూమి కలిగి ఉన్న వారికి వంద రోజులు పని కల్పిస్తామన్నారు. పిఎం జన్‌మన్ పథకం కింద ఆ గూడెంకు అవసరమైన సీసీ రోడ్లు, పక్కా గృహాలు, మంచినీటి సౌకర్యం కల్పిస్తామని తెలిపారు.

## 26న శతాబ్ది ఉత్సవాల ప్రారంభ సభ

**ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్**

సిపిఐ శతాబ్ది ఉత్సవాల ప్రారంభ సభ ఒంగోలులో ఈ నెల 26న నిర్వహిస్తున్నట్లు సిపిఐ ప్రకాశం జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ తెలిపారు. దేశ స్వాతంత్ర్య పోరాటంలో పార్టీ కీలక పాత్ర పోషించి, కార్మికుల వర్గానికి అండగా నిలిచి, రైతాంగ పోరాటాలలో ముందు నిలిచి పోరాటాలు చేసిందన్నారు. భూ పోరాటాల ద్వారా లక్షలాది మంది పేదలకు భూములు అప్పగించి, తెలంగాణ సాయుధ పోరాట ఉద్యమానికి నాయకత్వం వహించిందన్నారు. దేశంలోని పేదల సమస్యల పరిష్కారానికి ముందు నిలిచి పోరాడి సాధిస్తున్న పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని తెలిపారు. సిపిఐ ఆవిర్భవించి వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈనెల 26న ఒంగోలులో అద్దంకి బస్టాండ్ నుండి సివిఎన్ రీడింగ్ రూమ్ వరకు ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం సివిఎన్ రీడింగ్ రూమ్ ఆవరణంలో బహిరంగ సభ జరుగుతుందన్నారు. బహిరంగ సభకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య, మాజీ ఎమ్మెల్సీ, సిపిఐ రాష్ట్ర నాయకులు పిజె.చంద్రశేఖరరావు, సిపిఐ రాష్ట్ర నాయకులు నల్లూరి వెంకటేశ్వర్లు హాజరవుతున్నారన్నారు. కార్యక్రమాలకు అభ్యుదయవాదులు, విద్యావంతులు, సిపిఐ అభిమానులు, ప్రజలు విరివిగా పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

**యర్రగొండపాలెం :** శతాబ్ది ఉత్సవాల ప్రారంభం సందర్భంగా ఈనెల 26వ తేదీన ఒంగోలులో జరిగే ప్రదర్శన, బహిరంగ సభలను విజయవంతం చేయాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి దేవండ్ల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో బహిరంగ సభల కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు టిసిహెచ్ చెన్నయ్య, కెవి కష్ణగౌడ్, బాణాల రామయ్య, నక్కా తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

## 'కృష్ణవేణి'లో సెమీ క్రిస్మస్ వేడుకలు

**ప్రజాశక్తి-యర్రగొండపాలెం**

యర్రగొండపాలెం పట్టణంలోని కష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో మంగళవారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఇన్‌ఛార్జి అబ్దుల్ రెహమాన్ మాట్లాడుతూ ఉత్తమ సమాజానికి క్రీస్తు బోధనలు దోహదం చేస్తాయని తెలిపారు. ప్రతి ఒక్కరి పట్ల ప్రేమ, కరుణ, జాలి, దయ కలిగి ఉండాలన్నారు. ప్రజలంతా సుభిక్షంగా సుఖసంతోషాలతో ఉండాలని తెలిపారు. మానవాళి ప్రేమ, కరుణ, జాలి, దయ కలిగి ఉండాలన్నారు. కుల, మత, వర్గ, విభేదం లేకుండా సేవా మార్గంలో మెలగడమే క్రైస్తవం అన్నారు. కేక్ కట్ చేసి పంచి పెట్టారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. విద్యార్థులు వేసిన వేషధారణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కార్యక్రమంలో కష్ణవేణి టాలెంట్ స్కూల్ ఇంచార్జి అబ్దుల్ రెహమాన్, ఉపాధ్యాయులు కష్ణకుమారి, ఈశ్వరి, స్వప్న, శివ, గోవర్ధిని, విజయలక్ష్మి, అనూష ,కిరణ్ బాబు, అంజలి తదితరులు పాల్గొన్నారు.

### విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని

# 27న పోరుబాట: వైసిపి

**ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్**

రాష్ట్ర ప్రభుత్వం పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని కోరుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 27న పోరుబాట కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ ఒంగోలు నియోజక వర్గ ఇన్‌ఛార్జి చుండూరి రవిబాబు తెలిపారు. పోరుబాటకు సంబంధించిన పోస్టర్లను మంగళవారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడు మాసాలలోనే ఒక్క విద్యుత్ ఛార్జీల మీదనే ప్రజలపై రూ.15,400 కోట్ల భారం మోపిందన్నారు. ట్రూఆఫ్ ఛార్జీల పేరు మీద గత రెండు నెలల నుంచి పెంచిన కరెంటు ఛార్జీలు ప్రజల నుంచి వసూలు చేస్తున్నారని తెలిపారు. ప్రజల నుంచి సంపద సృష్టించడం అంటే వారి మీద భారాలు మోపడమా.? అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రజలపై భారాలు వేసి తద్వారా సంపద సృష్టించడం ఒక్క చంద్రబాబు నాయుడికే సాధ్యమని విమర్శించారు. తాము అధికారంలోకి వస్తే విద్యుత్ చార్జీలు పెంచబోమని చెప్పిన చంద్రబాబు అధికారంలోకి వచ్చిన తరువాత వివిధ రకాల భారాలను ప్రజలపై మోపుతున్నారని చెప్పారు. కరెంటు ఛార్జీల పెంపునకు నిరసనగా ఈనెల 27న వైసిపి చేపట్టిన పోరుబాట కార్యక్రమంలో వైసిపి శ్రేణులు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు బత్తుల బ్రహ్మానంద రెడ్డి, బొట్లా సుబ్బారావు, దామరాజు క్రాంతి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

యర్రగొండపాలెంలో పోస్టర్ ఆవిష్కరిస్తున్న వైసిపి నాయకులు

### పోరుబాట పోస్టర్ ఆవిష్కరణ

**యర్రగొండపాలెం:** పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో ఈనెల 27న కరెంట్ ఛార్జీలపై జరుపతలపెట్టిన నిరసన కార్యక్రమానికి సంబంధించి పోస్టర్‌లను మంగళవారం ఆవిష్కరించారు. ఈ సంధర్భంగా వైసీపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఒంగోలు మూర్తిరెడ్డి మాట్లాడుతూ తాము అధికారంలోకి వస్తే కరెంట్ ఛార్జీలు ఇంకా తగ్గిస్తామని మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే ప్రజలపై రూ.15,485 కోట్లు భారం మోపారని ఆరోపించారు. ఈ నేపథ్యంలో చంద్రబాబు మోసాన్ని ఎండగడుతూ ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో యర్రగొండపాలెం పట్టణంలోని విద్యుత్ సబ్ స్టేషన్ ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. అధిక సంఖ్యలో వైసీపీ శ్రేణులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంపిపి దొంతా కిరణ్ గౌడ్, మండల కన్వీనర్ ఓబుల్‌రెడ్డి, సర్పంచ్‌లు ఏకుల ముసలారెడ్డి, కోటిరెడ్డి, పబ్బిశెట్టి శ్రీను, దుగ్గెంపూడి సుబ్బారెడ్డి, నాయకులు రాములు నాయక్, దోమకాల వెంకటేశ్వర్లు, జబివుల్లా, వెంకటేశ్వరరెడ్డి, నర్రెడ్డి వెంకటరెడ్డి, గిరిబాబు, రోశిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఈవిఎం గోడౌన్‌లో కలెక్టర్ పరిశీలన

**ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్**

ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు మేరకు చేపట్టే సాధారణ తనిఖీల్లో భాగంగా మంగళవారం ఉదయం ఒంగోలు భాగ్యనగర్‌లోని ఈవిఎం గోడౌన్‌ను కలెక్టర్ ఏ.తమీమ్‌అన్సారియా సందర్శించారు. అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా ఈవిఎమ్‌లు భద్రపరచిన స్ట్రాంగ్ రూమ్‌లను రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి పరిశీలించి సంబంధిత రిజిస్టర్‌లో సంతకాలు చేశారు. అక్కడ ఏర్పాటు చేసిన సిసి కెమెరాల పనితీరును, స్ట్రాంగ్ రూమ్‌లను రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి కలెక్టర్ పరిశీలించి.. అధికారులకు సూచనలు చేశారు. కలెక్టర్ వెంట ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ రాజ్యలక్ష్మి, రాజకీయ పార్టీలకు చెందిన వైసిపి ప్రతినిధి దామరాజు క్రాంతికుమార్, టిడిపి ప్రతినిధి కోనేటి వెంకటరావు, బిజెపి ప్రతినిధి బసినేపల్లి రాజశేఖర్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి ఎస్.కె రసూల్, సిపిఎం ప్రతినిధి బి.రఘురామ్, రాజశేఖర్‌రెడ్డి, ఉపేంద్ర, నవీన్, ఎన్నికల విభాగ అధికారులు పాల్గొన్నారు.

ఈవిఎం గోడౌన్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్

# విద్యుత్ సబ్సిడీని క్షౌరశాలలకు వర్తింపజేయాలి

### ఎమ్మెల్యే దామచర్లకు నాయిబ్రాహ్మణుల వినతి

**ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్**

ఒంగోలు నియోజకవర్గంలో క్షౌర వృత్తిదారులకు 150 యూనిట్ల ఫ్రీవిద్యుత్ సబ్సిడీని అమలు చేయాలని ఒంగోలు పట్టణ క్షౌర శాలల సంఘం నాయకులు మంగళవారం ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ 2019 ఫిబ్రవరి ఆరో తేదీన అప్పటి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జీఓ ఆర్‌టి నెంబర్ 15 ద్వారా రాష్ట్రంలో నాయిబ్రాహ్మణ క్షౌర వృత్తిదారులకు 150 యూనిట్ల వరకు విద్యుత్‌ను ఉచితంగా ఇచ్చిందని తెలిపారు. ఈ జీవోను తిరుపతి ఎపిఎస్‌పిడిసిఎల్, విశాఖ పట్నం ఎపిఇపిడిసిఎల్ సంస్థలు అమలు చేస్తున్నాయని వివరించారు. ఎపి ట్రాన్స్‌కో విజయవాడ పరిధిలో 150 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకం అమలు కావడం లేదని తెలిపారు. అందువల్ల ఒంగోలు నియోజకవర్గంలోని సుమారు 250 మంది నాయిబ్రాహ్మణ క్షౌర వృత్తిదారులకు ఈ విద్యుత్ సబ్సిడీ అందడం లేదని వివరించారు. ప్రస్తుతం క్షౌరవృత్తి రంగంలో కార్పొరేట్ సంస్థలు ప్రవేశించినందున క్షౌర వృత్తిదారులకు వృత్తి బాగా దెబ్బతిని, వారి ఆర్థిక పరిస్థితి రోజురోజుకూ దిగజారుతోందని వివరించారు. ప్రభుత్వంతో మాట్లాడి 150 యూని ట్ల ఉచిత విద్యుత్ పథకం ఒంగోలు నియోజకవర్గంలోని క్షౌర వృత్తి దారులకు అమలయ్యేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. నాయిబ్రాహ్మణులకు కమ్యూనిటీ హాలు కట్టించి ఇస్తానని గత ఎన్నికలకు ముందు హామీ ఇచ్చారని, తమకు కమ్యూనిటీ హాలు కట్టించి ఇవ్వాలని కోరారు. గుర్తింపు కార్డులు ఇప్పించాలన్నారు. వినతిపత్రం సమర్పించిన వారిలో సంఘం నాయకులు కొణిజేటి రామకృష్ణ, ఏల్చూరి వెంకటేశ్వర్లు, బూసరపల్లి శ్రీనివాసరావు ఉన్నారు.

దామచర్లకు అర్జీ ఇస్తున్న నాయిబ్రాహ్మణులు

సర్క్యులేషన్ ప్లాన్‌ను నోటీసు బోర్డులో పెడుతున్న కమిషనర్

## నగరంలో నూతన సర్క్యులేషన్ ప్లాన్ అమలు

### ఓఎంసీ కమిషనర్ వెంకటేశ్వరరావు

**ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్**

ఒంగోలు నగరంలో రోడ్డు వెడల్పు తక్కువగా ఉండి, జనసాంద్రత మరియు నిర్మాణ సాంద్రత ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో సంబంధిత భవన యజమానులు భవన నిర్మాణాలు సులభతరం చేసుకునేందుకు వీలుగా సంబంధిత ప్రాంతాలలో నూతన సర్క్యులేషన్ ప్లాన్ తయారుచేసినట్లు నగరపాలక సంస్థ కమిషనర్ కె.వెంకటేశ్వరరావు తెలిపారు. నూతన ప్లాన్‌కు సంబంధించిన వివరాలను మంగళవారం టౌన్ ప్లానింగ్ సిబ్బందితో కలిసి కమిషనర్ ఆధ్వర్యంలో కార్పొరేషన్ కార్యాలయంలోని నోటీసు బోర్డులో పెట్టారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరపాలక సంస్థ పరిధిలో 43 సర్క్యులేషన్ ప్యాట్రన్‌లను తయారు చేయగా గుంటూరు రీజియన్ టౌన్ ప్లానింగ్ అండ్ కంట్రీ ప్లానింగ్ రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ ఆమోదించారని తెలిపారు. సంబంధిత సర్కులేషన్ పాట్రన్ల వివరాలను నగరపాలక సంస్థ మరియు నగరంలోని సంబంధిత సచివాలయాల్లోని నోటీస్ బోర్డులో ఉంచామని పేర్కొన్నారు. సర్కులేషన్ ప్లాన్‌లో ఏమైనా అభ్యంతరాలు, సూచనలు కానీ ఉంటే ఈ నెల 30వ తేదీ సాయంత్రం ఐదు గంటల లోపు సంబంధిత సచివాలయాల్లో గానీ, నగరపాలక సంస్థ కార్యాలయ పనివేళల్లో గానీ రాతపూర్వకంగా తెలియజేయాలని కోరారు.

వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న జిల్లా జడ్జి భారతి

## ఉచిత వైద్యశిబిరం

**ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్**

చైతన్య కార్డియాక్ సెంటర్ మరియు స్మార్ట్ విజన్ కంటి హాస్పిటల్ వారి సహకారంతో ఒంగోలు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెడికల్ క్యాంపును ఒంగోలు బార్ అసోసియేషన్ హాల్‌లో ప్రకాశం జిల్లా జడ్జి భారతి ప్రారంభించారు. కార్యక్రమంలో ఫ్యామిలీ జడ్జి అమ్మన్ రాజా, మూడో జిల్లా జడ్జి రాములు, అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి హేమలత, జూనియర్ సివిల్ జడ్జి ఇబ్రహీం షరీఫ్, బార్ ప్రెసిడెంట్ నాగిశెట్టి మోహన్‌దాస్, జనరల్ సెక్రటరీ ఏల్చూరి సురేంద్రబాబు, జాయింట్ సెక్రటరీ యస్ రామిరెడ్డి, గోపాల్‌రావు, సాంబశివరావు, న్యాయవాదులు వైద్యపరీక్షలు చేయించుకున్నారు.

## మానసిక వికలాంగులకు అన్నదానం

**ప్రజాశక్తి-యర్రగొండపాలెం**

పట్టణంలోని మాచర్ల రోడ్డులో గల సన్‌జో సేవాలయ మానసిక వికలాంగుల ఆశ్రమంలో మంగళవారం ప్రపంచ వికలాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సంధర్భంగా వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు గుమ్మా రాజయ్య మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మానసిక వికలాంగులను ఆదరించి వారికి చేయూతనందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షుడు పోలేపల్లి పెద్ద పాలంకయ్య, ప్రధాన కార్యదర్శి కనమాల కోటేశ్వర్లు, షేక్ నాసర్‌వలి, ఎస్ వెంకటరెడ్డి, తూమాటి కోటి పాల్గొన్నారు.

దుస్తులు పంపిణీ చేస్తున్న దృశ్యం

## సోషల్ మీడియా సభ్యులకు దుస్తులు పంపిణీ

**ప్రజాశక్తి-కొనకనమిట్ల**

మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా సోషల్ మీడియా కుటుంబ సభ్యులకు మంగళవారం ఎంపీపీ మూరబోయిన మురళీకృష్ణ దుస్తులను పంపిణీ చేశారు. సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ మాజీ సీఎం జన్మదినంతో పాటు క్రిస్మస్, జనవరి, సంక్రాంతి పండుగల సందర్భంగా అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వైసిపి కార్యకర్తలు, సోషల్ మీడియా సభ్యులకు అండగా ఉంటామని అన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ, సోషల్ మీడియా మండల కన్వీనర్ కోంద్రు వెంకటేశ్వర్లు, విద్యార్థి విభాగం జిల్లా కార్యదర్శి ఏలూరి సంజీవరెడ్డి, కో కన్వీనర్ బ్రహ్మారెడ్డి, టంగుటూరి వెంకటరావు, కోలా అనిల్, మార్కు, సొంగ శ్రీనాథ్, కార్యకర్త పాల్గొన్నారు.

బహుమతులు అందజేస్తున్న డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

## కబడ్డీ విజేతలకు బహుమతులు పంపిణీ

**ప్రజాశక్తి-దర్శి**

మండలంలోని శామంతపూడిలో జిల్లా స్థాయి కబాడి పోటిల్లో గెలుపొందిన విజేతలకు టిడిపి ఇన్‌ఛార్జి గొట్టిపాటి లక్ష్మి బహుమతులు అందజేశారు. ఎస్ఎం పూడి స్టార్స్ టీమ్‌కు మొదటి బహుమతి రూ.20,116 అందజేశారు. గజ్జలకొండ టీంకు 2వ బహుమతి రూ.15,116 రాయపాటి జగదీష్ అందజేశారు. మేదరమెట్ల టీంకు మూడవ బహుమతి రూ.10,116 దారం సుబ్బారావు అందజేశారు. దర్శి సందువారిపాలెం టీంకు 4వ బహుమతి రూ.5,116 పోకూరి నారాయణ స్వామి, జంపాలా నాగేశ్వరరావు అందజేశారు. కార్యక్రమంలో జిల్లాలోని క్రీడాకారులు, శామంతపూడి గ్రామ నాయకులు, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

వార్షికోత్సవ వేడుకలో కరస్పాండెంట్ ఏవి రమణారెడ్డి

## సరస్వతి స్కూల్ వార్షికోత్సవం

**ప్రజాశక్తి-తాళ్లూరు**

స్థానిక శ్రీసరస్వతి హైస్కూల్లో మంగళవారం వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా శ్రీసరస్వతి విద్యా సంస్థల చైర్మన్ ఎవి రమణారెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని అన్నారు. మూడు రోజుల నుండి విద్యార్థులకు క్రీడలు నిర్వహించినట్లు తెలిపారు. విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని నింపడం కోసం క్రీడా సంబరాలు నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో శ్రీసరస్వతి విద్యాసంస్థల డైరెక్టర్స్ గణేష్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు శ్రీరామమూర్తి, వెంకటరత్నం, వెంకారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# తెగుళ్ల నివారణకు సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

పొలం పిలుస్తుందిలో మాట్లాడుతున్న ఎఓ సంపత్‌కుమార్

రైతులకు యాప్‌ను వివరిస్తున్న పిసిపల్లి ఎఓ కె ప్రకాశరావు

రైంతులతో మాట్లాడుతున్న తాళ్లూరు ఎఓ బి ప్రసాదరావు

**ప్రజాశక్తి-సిఎస్ పురం**

మండలంలోని అంబవరం, ఒబ్బిరెడ్డిపల్లి గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం వ్యవసాయ అధికారి బి సంపత్‌కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ముందుగా గ్రామంలో సాగు చేసిన వరి, మినుము, కంది పంటలను పరిశీలించారు. మినుము పంటలో తెల్ల దోమను గమనించినట్లయితే ఎకరానికి 20 చొప్పున పసుపు రంగు జిగురు అట్టలు పొలంలో ఒక అడుగు ఎత్తులో ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. తెల్ల దోమ పసుపు రంగుకి ఆకర్శించబడి జిగురు అట్టలకు అంటుకొని చనిపోతాయని తెలిపారు. అనంతరం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రబీ సీజన్‌లో సాగు చేసిన శనగ, మినుము, జొన్న, మొక్క జొన్న, ఎండు మిరప, వరి పంటలకు ప్రభుత్వం ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన పథకంను ఈనెల 31వరకు పొడగించినట్లు తెలిపారు. కావున రైతులు ప్రీమియంను మీసేవ సెంటర్లలో చెల్లించి పంటలు బీమా నమోదు చేసుకోవాలని చెప్పారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పాస్ పుస్తకం జిరాక్స్, బ్యాంకు పుస్తకం జిరాక్స్, ఆధార్ జిరాక్స్, ఫోన్ నెంబరు, పంట సాగు పత్రం తీసుకొని మీసేవ సెంటర్‌కు వెళ్లి ప్రీమియం చెల్లించాలన్నారు. వ్యవసాయశాఖ ద్వారా అమలవుతున్న వివిధ పథకాలను గురించి రైతులకు వివరించారు. కార్యక్రమంలో ఎఇఒ పావలి శ్రీనివాసులు, రైతు సేవా కేంద్రం అధికారులు పివి అనూష, వి చిరంజీవి, అంబవరం సర్పంచ్ కె కొండయ్య, దర్శిగుంటపేట ఎంపిటిసి ఎం గురవయ్య, రైతులు పాల్గొన్నారు.

**దర్శి :** మండలంలోని పెద్దఉయ్యాలవాడ, కొర్లమడుగు రైతు సేవా కేంద్రాల పరిధిలోని పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని ఏఓ వి బాలకృష్ణనాయక్ అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన వరి దాన్యం రైతు సేవ కేంద్రంలో అమ్ముకోవాలని, రైతులందరూ వ్యవసాయశాఖ సేవలను వినియోగించుకోవాలని కోరారు. వ్యవసాయశాఖ ప్రవేశపెట్టిన పథకాల గురించి అవగాహన కల్పించారు. ప్రతి మంగళ, బుధవారాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం ద్వారా క్షేత్ర సందర్శన జరుగుతుందని తెలిపారు. పంటలపై ఆశించు చీడ, పీడలు, తెగుళ్ళను పరిశీలించి సలహాలు ఇస్తున్నట్లు తెలిపారు. పంట సాగు చేసిన రైతులందరూ పంట నమోదు చేయించుకోవాలని చెప్పారు. తద్వారా అనేక రకాల ఉపయోగాలు ఉన్నాయని అన్నారు. ప్రతికూల పరిస్థితుల్లో పంట నష్టం వాటిల్లినప్పుడు పంటలకు ఇన్సూరెన్స్ వర్తించాలన్న, రైతు పండించిన పంటలను మార్కెట్లో గిట్టుబాటు ధరకు అమ్ముకోవాలన్న, పంట నమోదు అవసరమని సూచించారు. రబీ పంట కాలంలో పొగకు పంటకు ప్రత్యామ్నాయంగా రైతులు శనగ, ఇతర పంటలను సాగుచేయాలని సూచించారు. రైతులు సాగు చేసే ప్రతి పంటకు క్రాప్ ఇన్సూరెన్స్ చేయించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు డి సునీత, సి మాధురి, రైతులు పాల్గొన్నారు.

**తాళ్ళూరు :** మండలంలోని లక్కవరం, గంగవరం, నాగంబొట్లపాలెం గ్రామాల్లో వ్యవసాయ అధికారి బి ప్రసాదరావు ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు కె బాలాజీనాయక్ మాట్లాడుతూ పంట కోత ప్రయోగాల వలన బహుళ ప్రయోజనాలు ఉన్నాయన్నారు. ఎరుగుమతులు, దిగుమతులు, ధరల స్థిరీకరణ, ధరల నియంత్రణ తదితర అంశాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ అధికారి బి.ప్రసాదరావు, ఆత్మ ఎటిఎం కె.రామిరెడ్డి, విఎఎలు భార్గవి, వీరాంజనేయులు, సుమ, రైతులు పాల్గొన్నారు.

**కొనకనమిట్ల :** మండలంలోని గార్లదిన్నె, నాగంపల్లి గ్రామాల్లో వ్యవసాయ అధికారి ప్రసన్నరంగలక్ష్మీ ఆధ్వర్యంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిఎంఎఫ్‌బివై పథకంలో ఈ నెల 31 వరకు కేంద్ర ప్రభుత్వం పొడిగించినట్లు తెలిపారు. రబి సీజన్‌కు సంబంధించి పంట నమోదు తప్పకుండా చేయించుకోవాలని అన్నారు. అందుకు సంబంధించిన పొలం పాస్‌పుస్తకం, ఆధార్‌కార్డు, రైతు సేవా కేంద్రంలో ఇచ్చి నమోదు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో విఎఎ బి తనూజ, కె ప్రశాంత్, రైతులు పాల్గొన్నారు.

**పీసీపల్లి :** రైతులు అందరూ తెగుళ్ల యాప్ డౌన్లోడ్ చేసుకుని పంటలు సాగుపై అవగాహన కలిగి ఉండాలని ఎఓ కె ప్రకాశరావు తెలిపారు. మండలంలోని పెద చేర్లోపల్లి రైతు సేవా కేంద్రం నందు పొలం పిలుస్తోంది కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ముందుగా రైతుల పొలలను పరిశీలించారు. పిడిఎస్ఎస్ యాప్ గురించి రైతులకు అవగాహన కల్పించారు. ఈ యాప్‌లో పంటపై వచ్చే పురుగు కానీ, తెగులు కానీ ఒక ఫోటో తీసి ఫోటో పొందు పరిస్తే వెంటనే ఆ యాప్‌లో రైతుకు ఏ పురుగు మందు ఏ తెగులుకు ఎంత మందు, ఎంత మోతాదులో కొట్టలో చూపిస్తుందని అన్నారు. రైతులు అందరు ఈ యాప్ వలన ప్రయోజనం వుంటుందని రైతులకు తెలిపారు. ప్రస్తుతం అందరూ కచ్చితంగా భీమా చేసుకోవాలని తెలిపారు. వరి కోసే రైతులు వాయిదా వేసుకోవాలని అన్నారు. వర్షాలున్న కారణంగా జాగ్రత గురించి వివరించారు. కార్యక్రమంలో గ్రామ సహాయక అధికారి మనోహర్, పుల్లయ్య పాల్గొన్నారు.

**పొదిలి :** రైతులు సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎఓ ఎస్‌కె జైను లాబ్దిన్ అన్నారు. మండలంలోని సూదనగుంట, తుమ్మగుంట గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. రైతులతో ముఖాముఖి నిర్వహించారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల వలన కంది పంటకు ఎలాంటి నష్టం వాటిల్లుతుందని రైతులు అడిగి తెలుసుకున్నారు. వర్షాలు అధికమైతే కంది పంట పూత రాలి దిగబడి తగ్గుతుందని తెలిపారు. కందిలో పూతరాలకుండా ఫ్లోనోఫ్లిక్స్ 2 మిల్లీ లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయాలని తెపారు. ఇతర పురుగులు ఆశించకుండా సస్యరక్షణ చర్యలు చేపట్టాలని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మొబైల్ యాప్‌లో రైతు తన పంటను ఆశించిన ఫోటోను పెట్టినట్లయితే వెంటనే పురుగు నివారణ చర్యలు రైతుల మొబైల్ నందు కనపడుతుందని తెలిపారు. రైతులు యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలని తెలిపారు.

రైతులతో మాట్లాడుతున్న దర్శి ఎఓ బాలకృష్ణనాయక్

రైతులతో మాట్లాడుతున్న కొనకనమిట్ల ఎఓ ప్రసన్నరంగలక్ష్మి

తెగుళ్ల యాప్‌ను వివరిస్తున్న పొదిలి ఎఓ ఎస్‌కె జైనులాబ్దిన్

# రోడ్డు పక్కన కంప చెట్లు తొలగింపు

**ప్రజాశక్తి -కొనకనమిట్ల**

మండలంలోని గనివెనపాడులో వీధులలో ఇరువైపుల వేపుగా పెరిగిన పిచ్చిచెట్లను సర్పంచ్ పాలూరి లక్ష్మీ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ప్రోక్లైన్‌తో తొలగించే పనులకు మంగళవారం శ్రీకారం చుట్టారు. ఇరువైపులా పిచ్చి చెట్లు పెరగటంతో రాకపోకలకు ఇబ్బందిగా ఉన్నదని, రాత్రి సమయంలో విషసర్పాల బెడదతో గ్రామస్తులు ఇబ్బందులు పడకూడదని గమనించి పనులు చేస్తున్నట్లు తెలిపారు. పండుగలకు దూర ప్రాంతాలకు వలస వెళ్లిన కార్మికులు గ్రామానికి చేరడంతో గ్రామం సందడి నెలకొందన్నారు. క్రిస్మస్, జనవరి, సంక్రాంతి పండుగలు వరుసుగా రావడంతో అందరూ ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని గ్రామంలో పిచ్చిచెట్లను తొలగిస్తున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ లక్ష్మి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గ్రామంలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవలసిన బాధ్యత అందరిదన్నారు. వీధులు శుభ్రంగా ఉంచుకోవడం వల్ల వ్యాధులు దరిచేరవన్నారు. వీధులలోని స్థంభాలకు లైటింగ్ ఏర్పాటు చేస్తున్నారు. గ్రామస్తులందరూ శాంతియుత వాతావరణంలో పండుగలను జరుపుకోవాలని ఆకాంక్షించారు.

రోడ్డు ప్రక్కన చెట్లు తొలగింపు పనులు చేయిస్తున్న దృశ్యం

## వైభవంగా వార్షికోత్సవం

**ప్రజాశక్తి-దర్శి**

పట్టణంలోని శివాలయం ఆవరణలోని శ్రీవీరభద్రుని 5వ వార్షికోత్సవం మంగళవారం వైభవంగా నిర్వహించారు. వీరభద్రుని విగ్రహంనకు భక్తులు పాలతో అభిషేకం చేశారు. ఈ సందర్భంగా స్వామికి కిరీటం, కత్తిని అందజేశారు. ప్రసాద వితరణ పంపిణీ చేశారు. భక్తులు జూపల్లి గురప్పనాయుడు మాట్లాడుతూ ప్రతి సోమవారం దేవాలయంలో పూజలు ఉంటాయని తెలిపారు. 2019 డిసెంబర్ 24న స్థానిక శివాలయంలో శ్రీవీరభద్రుని విగ్రహంను ప్రతిష్టించామని తెలిపారు. అప్పటి నుండి వార్షికోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు వినియోగించారు. కార్యక్రమంలో వెలమ శ్రేయోభివృద్ధి సంఘం నాయకులు జూపల్లి వీరారావు, జూపల్లి కోటేశ్వరరావు, జూపల్లి శ్రీను, జూపల్లి వసంత, జూపల్లి వెంకటరావు, జూపల్లి శ్రీనివాసరావు, జూపల్లి ముద్దయ్యానాయుడు, జూపల్లి ఏడుకొండలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
7
బుధవారం 25 డిసెంబర్ 2024

# భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు

అర్జీలు స్వీకరిస్తున్న తహశీల్దారు శ్రీనివాసరావు

**ప్రజాశక్తి - రేపల్లె**

భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తహశీల్దారు మోర్ల శ్రీనివాసరావు తెలిపారు. మండల పరిధిలోని చెన్నుపల్లివారిపాలెం గంగడిపాలెం గ్రామాలలో మంగళవార రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీత్దారు మాట్లాడుతూ రెవెన్యూకు సంబంధించిన దీర్ఘకాలిక సమస్యలు, అర్హులకు సంక్షేమ పథకాలను అందజేసేందుక రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న భూ సమస్యలను సదస్సుల్లో పరిషరిస్తున్నట్లు తెలిపారు. భూములకు సంబంధించిన ధవీకరణ పత్రాలు, అడంగల్, 1బిలలో తప్పులు ఉన్నా, భూముల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నా సదస్సుల్లో పరిష్కరించుకోవచ్చన్నారు. తొలుత గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం నిర్వహించిన సభలో ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. సంక్షేమ పథకాల కోసం అందిన దరఖాస్తులను సంబధిత అధికారులకు నివేదించి మంజూరునకు కషి చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా చెన్నుపల్లివారిపాలెం సర్పంచి ముత్తిరెడ్డి జయరామయ్య మాట్లాడుతూ సంక్షేమం, అభివద్ధి కార్యక్రమాలు ఓ పక్క కొనసాగిస్తూనే ప్రజల ఆస్తుల రక్షణకు రాష్ట్ర కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో చెన్నుపల్లి నాగమల్లేశ్వరరావు, వెంకట సుబ్బారావు ,పుల్లారావు, నీలి వరప్రసాద్, ఆర్ఐ రాంబాబు, విఆర్ఒలు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

**వేమూరు :** మండల పరిధిలోని బూత్‌మిల్లి గ్రామంలో రెవెన్యూ సదస్సు మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దారు సుశీల మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా భూ సమస్యలపై 16 అర్జీలు వచ్చినట్లు తహశీల్దారు తెలిపారు. ఈ కార్యక్రమంలో విఆర్ఒలు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వార్డుల్లో కమిషనర్ పర్యటన

డంపింగ్ యార్డును పరిశీలిస్తున్న కమిషనర్

**ప్రజాశక్తి-బాపట్ల**

బాపట్ల పురపాలక సంఘం పరిధిలోని పలువార్డుల్లో మున్సిపల్ కమిషనర్ జి.రఘునాథరెడ్డి మంగళ వారం పర్యటించారు. తొలుత 8వ వార్డులోని మల్లికార్జున బందావనం శ్మశాన వాటిక అభివద్ధి పనులను పరిశీలించారు. అనంతరం 3వ వార్డు హిందూ స్మశాన వాటికలో నిర్మాణ దశలో ఉన్న విద్యుత్ దహనశాల అభివద్ధి పనులను పరిశీలించారు. అనంతరం సూర్యలంక రోడ్డులోని అన్నా క్యాంటీన్‌ను పరిశీలించారు. క్యాంటీన్‌లోని సౌకర్యాలు, ఆహార నాణ్యతపై క్యాంటీన్ వచ్చిన వారిని అడిగి తెలుసుకున్నారు. ప్లేట్లు శుభ్రంగా కడిగి ఉంచాలన్నారు.క్యాంటీన్ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. అనంతరం జమ్ములపాలెం రోడ్‌లోని మున్సిపల్ డంపింగ్ యార్డు ను పరిశీలించారు. అక్కడ బయో మైనింగ్ జరుగుతున్న తీరును పరిశీలించారు. కమిషనర్ వెంట శానిటరీ ఇన్ స్పెక్టర్ డి. శ్రీనివాసరావు, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

# ఈవ్‌టీజింగ్ నివారణపై అవగాహన

విద్యార్థులకు అవగాహన కలిస్తున్న ఎస్ఐ

**ప్రజాశక్తి- చెరుకుపల్లి**

విద్యార్థులు ఈవ్ టీజింగ్, సైబర్ క్రైమ్, రోడ్డు ప్రమాదాల పట్ల అవగాహన కలిగి ఉండాలని చెరుకుపల్లి ఎస్ఐ అనీల్ కుమార్ తెలిపారు. మండల పరిధిలోని గుల్లపల్లి ఎన్ఆర్ఐ జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు, సైబర్ క్రైమ్, ఈవ్ టీజింగ్ పట్ల విద్యార్థులు జాగ్రత్తగా వ్యవహరిం చాలన్నారు. ఎవరైనా ఈవ్ టీజింగ్ పాల్పడితే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎవరైనా ఈవ్‌టీజింగ్‌కు పాల్పడితే కళాశాల ప్రిన్సిపల్ లేదా పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ కిషోర్‌కుమార్, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఈ క్రాప్ నమోదు చేయించుకోవాలి

పంగులూరులో రైతులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

**ప్రజాశక్తి-పర్చూరు**

మండల పరిధిలోని చెరుకూరు గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని ఎఒ రామ్మోహనరెడ్డి అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సహాయ వ్యవసాయ సంచాలకులు ఎన్.మోహన్ రావు మాట్లాడుతూ పంటలు సాగు చేసిన రైతులు ఈ క్రాప్ నమోదు చేయించుకోవాలన్నారు. కౌలు రైతులు కూడా ఈ క్రాప్ నమోదు చేయించుకోవాలన్నారు. వరి,మొక్కజొన్న, శనగ, వేరుశనగ,మినుము, పెసర, జొన్న పంటలు సాగు చేసిన రైతులు పంటల బీమా చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు మోహన్ రావు, మాజీ జడ్‌పిటిసి దాసరి ఉషారాణి, డిసిఎంఎస్ టెక్నికల్ అసిస్టెంట్ మహేష్ గుప్తా, రైతులు, వ్యవసాయ శాఖ సిబ్బంది, రావెప్ విద్యార్థులు, గ్రామ వ్యవసాయ సహాయకుడు నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

**కారంచేడు :** రబీలో పంటలు సాగు చేసిన రైతులు తప్పనిసరిగా పంటల బీమా చేయించుకోవాలని ఎఒ కె.సుధీర్ బాబు తెలిపారు. మండల పరిధిలోని స్వర్ణపాలెం, దగ్గుబాడు రైతుసేవాకేంద్రాల పరిధిలో పొలంపిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఒ సుధీర్‌బాబు మాట్లాడుతూ పంటల బీమా ప్రీమియం చెల్లించేందుకు ఈనెల 31వరకూ గడువుఉన్నట్లు తెలిపారు. శనగకు ఎకరానికి 84. వరికి ఎకరానికి రూ.126, మినుముకు ఎకరానికి రూ. 60,పెసరకు ఎకరానికి రూ.36, మొక్క జొన్నకు ఎకరానికి రూ.105, జొన్నకు ఎకరానికి రూ.38, వేరుశనగకు ఎకరానికి రూ.90 వంతున ప్రీమియం చెల్లించాలన్నారు. తుఫాను ప్రభావంతో వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్ర మంలో ఎటిఎం హారిక , విఎఎలు దుర్గారావు , కిషోర్, బిందు మాధురి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

పర్చూరులో వరి ధాన్యాన్ని పరిశీలిస్తున్న అధికారులు

**పంగులూరు :** విత్తశుద్ధి చేయడం ద్వారా మొక్కజొన్న పంటలో కత్తెర పురుగును నివారించవచ్చునని ఎఒ డి. సుబ్బారెడ్డి తెలిపారు. మండల పరిధిలోని రేణింగవరం, కశ్యాపురం గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఒ మాట్లాడుతూ కత్తెర పురుగు నివారణకు సైన్ ట్రానిలిప్రోల్19.8 శాతం దయ మేధాక్సమ్ 19.8 శాతం ఎఫ్ఎస్ఎ 4 మిల్లీలీటర్లు కేజీ విత్తనంతో విత్తన శుద్ధి చేయాలన్నారు. పంటల ప్రీమియం చెల్లించేందుకు ఈనెల 31 వరకూ గడువు ఉన్నట్లు తెలిపారు. మొక్కజొన్న పంటకు ఎకరానికి రూ.105, శనగకు ఎకరాకు రూ.84 రూపాయల ప్రీమియం చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ శాఖ సిబ్బంది, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

**అద్దంకి :** మండల పరిధిలోని పేరాయపాలెం, మోదేపల్లి గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఒ కొ్రపాటి వెంకటకష్ణ మాట్లాడుతూ ప్రస్తుతం తుఫాన్ ప్రభావంతో వర్షాలు పడే అవకాశాలు ఉన్నటుల తెలిపారు. వరికోత దశలో ఉన్నందున పొలంలో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు. రెండు,మూడు రోజుల పాటు వరి కోతలు కోయవద్దని సూచించారు. రబీలో పంటలు సాగు చేసిన రైతులు ఈనెల 31 లోపు పంటల బీమా చేయించుకోవాలన్నారు. వరికి ఎకరానికి రూ.126 వంతున ప్రీమియం చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన శాఖ అధికారి ఎస్.దీప్తి,గ్రామ వ్యవసాయ సహాయకుడు దుర్గారావు, రైతులు పాల్గొన్నారు.

**అమృతలూరు :** వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని ఎఒ ఉయ్యూరు లోకేశ్వరి తెలిపారు. మండల పరిధిలోని మోపర్రు , వామన గుంటపాలెం గ్రామాల్లో పొలం పిలుస్తోంది నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఒ మాట్లాడుతూ రైతులు హార్వెస్టర్ల ద్వారా వరి కోతల కోసిన ధాన్యాన్నిపై టార్పాలిన్ పట్టలు కప్పుకొని భద్రపరుచుకోవాలన్నారు. రబీ సీజన్ మినుము, పెసర, జొన్న, మొక్కజొన్న పంటలు సాగు చేసిన రైతులు ఈ నెల 31లోపు పంటల బీమా ప్రీమియం చెల్లించాలన్నారు. మినుముకు ఎకరానికి రూ.60, పెసరకు రూ.36, జొన్నకు రూ.38 , మొక్కజొన్నకు రూ.105 ప్రీమియం చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ శ్రీకాంత్, ఎంపిఇఒలు, విఎఎలు, రైతులు పాల్గొన్నారు.

## నవ్యాంధ్రప్రదేశ్ నిరుద్యోగుల సంఘం

## నియోజకవర్గ అధ్యక్షుడిగా నరేంద్ర

**ప్రజాశక్తి- పంగులూరు**

నవ్యాంధ్రప్రదేశ్ నిరుద్యోగుల సంఘం అద్దంకి నియోజక వర్గ అధ్యక్షుడిగా దుడ్డు నరేంద్ర నియమితులయ్యాడు. రాష్ట్ర అధ్యక్షుడు ఎస్‌జకుమార్ నుంచి నియామక పత్రం మంగళవారం అందినట్లు నరేంద్ర తెలిపారు. ఈ సందర్భంగా నరేంద్ర మాట్లాడుతూ త్వరలో అద్దంకి అసెంబ్లీ నియోజకవర్గంలోని అన్ని మండలాలకు అధ్యక్షులను నియమిస్తామని తెలిపారు. నిరుద్యోగుల సమస్యలపై, ఔట్ సోర్సింగ్ మరియు కాంట్రాక్టు ఉద్యోగులను పర్మినెంట్ చేసేవరకూ కృషి చేస్తామని తెలిపారు. ప్రైవేటు విద్యా సంస్థల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది సమస్యలను ప్రభుత్వం దష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి నవ్యాంధ్రప్రదేశ్ నిరుద్యోగ సంఘం శక్తి వంచన లేకుండా కషి చేస్తుందని ఆయన తెలిపారు.

## విద్యార్థులకు అవగాహన

**ప్రజాశక్తి-వేటపాలెం**

మానవ హదయం మెకానికల్ వాల్వ్ డిజైన్‌లతో కూడి ఉంటుందని చెన్నై బిఎస్‌వి ప్రొఫెసర్ అప్లైడ్ మెకానిక్స్ అండ్ బయో మెడికల్ ఇంజినీరింగ్, ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రొఫెసర్ ప్రసాద్ పట్నాయక్ తెలిపారు. స్థానిక సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో మెకానికల్ ఇంజినీరింగ్ చదువుతున్న విద్యార్థులకు మోడలింగ్ ఆఫ్ మెకానికల్ సర్క్యులేటరీ సపోర్ట్ సిస్టమ్స్ ఫర్ ది హ్యూమన్ బాడిపై గెస్ట్ లెక్చర్ మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రసాద్ పట్నాయక్ మాట్లాడుతూ హదయం ఒక డబల్ పంపు అని పేర్కొన్నారు. దానిలో ఉండే డిజైన్ మెకానికల్ ఇంజినీరింగ్ ప్రతిభా పాటవాలకు సంబంధించిన అంశమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ వనమా రామకష్ణారావు , కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు, ప్రిన్సిపల్ కె. జగదీశ్ బాబు, మెకానికల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి లక్ష్మి తులసి చావలి, ఇంజినీరింగ్ విభాగం అధ్యాపకులు , బి.టెక్ రెండు, మూడు సంవత్సరాల విద్యార్థులు పాల్గొన్నారు.

వైవి. సుబ్బారెడ్డిని సన్మానిస్తున్న వైసిపి నాయకులు

## కార్యకర్తలు కలిసి కట్టుగా పనిచేయాలి

### వైసిపి రీజనల్ కోఆర్డినేటర్ వైవి.సుబ్బారెడ్డి

**ప్రజాశక్తి- వేమూరు**

వైసిపి క్యాడర్ కలిసి కట్టుగా పని చేసి పార్టీకి పూర్వ వైభవం తెచ్చేందుకు వైభవానికి కృషి చేయాలని ఉమ్మడి గుంటూరు, కష్ణా జల్లాల రీజనల్ కోఆర్డినేటర్ వైవి.సుబ్బారెడ్డి సూచించారు. వైసిపి వేమూరు నియోజక వర్గ ఇన్‌ఛార్జి వరికూటి అశోక్ బాబు ఆధ్వర్యంలో చుండూరు మండల వైసిపి నాయకులు తాడేపల్లిలోని వైవి నివాసంలో ఆయన్ని మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా కొన్ని సంవత్సరాలుగా వైసిపి చుండూరు మండల నాయకుల మధ్య ఉన్న విభేదాలకు వైవి.సుబ్బారెడ్డి చొరవతో ఎట్టకేలకు స్వస్తి పలికారు. అందరూ కలిసి కట్టుగా పనిచేసి పార్టీ పూర్వ వైభవానికి కషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి చుండూరు మండల నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### వినియోగదారుల హక్కులపై

# అవగాహన కలిగి ఉండాలి

## సంయుక్త కలెక్టర్ ప్రఖర్‌జైన్

**ప్రజాశక్తి-బాపట్ల జిల్లా**

వినియోగదారుల హక్కులపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్‌జైన్ అన్నారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని పి.జి.ఆర్.ఎస్ హాల్‌లో జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో వినియోగదారుల హక్కుల గురించి ప్రతిఒక్కరూ తెలుసుకోవాలన్నారు. వినియోగదారులు అమ్మకాలు, కొనుగోలులో ఇబ్బందులు తలెత్తినట్లయితే వినియోగదారుల ఫోరం ద్వారా పరిష్కరించుకోవచ్చున్నారు. ప్రభుత్వం వినియోగదారుల శ్రేయస్సు కోసం న్యాయస్థానాలలో వర్చువల్ విచారణ మరియు డిజిటల్ సౌలభ్యం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దీనివల్ల వినియోగదారులు వ్యయ ప్రయాసలకు గురి కాకుండా సులభతరంగా ప్రయోజనాలను పొందవచ్చని తెలియజేశారు. జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా కాలేజీ, స్కూల్ స్థాయిలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. పోటీలలో గెలుపొందిన విజేతలకు ప్రశంసా పత్రాలు, మోమెంటోలు, నగదు బహుమతులను సంయుక్త కలెక్టర్ అందజేశారు. కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి విలియమ్స్, జిల్లా విద్యాశాఖ అధికారి పురుషోత్తం,బాపట్ల వినియోగదారుల సంఘం కార్యదర్శి పి.సి.సాయిబాబా, వినియోగదారుల సంఘాల ప్రతినిధులు, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రశంసా పత్రాలు అందజేస్తున్న జేసీ

### అకాల వర్షంతో

# వరికుప్పలకు పొంచి ఉన్న ముప్పు

**ప్రజాశక్తి-భట్టిప్రోలు**

కురుస్తున్న అకాల వర్షాలకు మాగాణి భూముల్లో వరికుప్పలు తడిసి ముద్దవుతున్నాయి. వాయుగుండం ప్రభావంతో సోమవారం అర్ధరాత్రి నుండి ఎడతెరిపి లేకుండా చిరుజల్లులు కురుస్తున్నాయి. ప్రస్తుతం రైతులు 90 శాతం పైగా వరి పంట కుప్పలుగా వేశారు. ఇంకా 10 శాతం మంది రైతులు కోతల కోసి ఊదే దశలోనే ఉన్నాయి. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు ఓదెలు తడిచిపోయాయి. వాతావరణ శాఖ హెచ్చరికల దృష్ట్యా వర్షం మరో మూడు రోజుల పాటు ఉంటుందని చెప్పడంతో ఓదెలు వర్షానికి పూర్తిగా తడిచిపోయి గింజ మొలకొచ్చే ప్రమాదం ఉంటుందని వాపోతున్నారు. అంతేకాక ఇప్పటికే రైతులు హడావుడిగా, కుప్పలు కూడా సక్రమంగా వేయలేదని, ప్రస్తుతం కురిసే వర్షాలకు కుప్పలు కూడా తడిసిపోతాయేమోనని భయందోళనకు గురవుతున్నారు. మాగాణి పొలాలలో ఇప్పటికీ తేమ అధికంగా ఉండటం, రబీకి సాగు చేసిన మినుము, పెసర పంట ఉరకతీతకు గురై దెబ్బతింటుందేమోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

వర్షంలో నానుతున్న వరికుప్పలు

**వర్షంతో అపరాలకు ఊరట**

ఖరీఫ్ సీజన్లో కురిసిన అధిక వర్షాలకు దెబ్బతిన్న వరి పొలాల స్థానంలో రైతులు వరి, మినుము పెసర పంటను సాగు చేశారు. ప్రస్తుతం ఆ పైరు నీటి కోసం ఎదురు చూస్తుండగా ప్రస్తుతం కురుస్తున్న వర్షం రైతులకు ఊరట కలిగించింది. వేద పద్ధతిలో సాగుచేసిన ఈ పంటకు ప్రస్తుతం నీటి ఆవశ్యకత ఎంతైనా ఉంది. ఇలాంటి సమయంలో కురిసే వర్షం మినుము పెసర పంటకు ఎంతో దోహదపడుతుందని ఆ రైతులు ఆనంద వ్యక్తం చేస్తున్నారు. పూర్తిగా చలికాలంగా ఉన్న ఈ సమయంలో మంచు పట్టి చలిగాలులు వియాల్సి ఉండగా వర్షాలు కురవటం కొంతమందికి ఉపయోగకరమైనప్పటికీ అధిక శాతం రైతులకు నష్టాన్ని కలిగించే ప్రమాదం ఉందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.

### చంద్రబాబూ..

# హామీలు గుర్తుకు తెచ్చుకో..

- ఛార్జీలు తగ్గించాలని
- 27న విద్యుత్ కార్యాలయం ఎదుట నిరసన
- మాజీ ఎమ్మెల్యే 'అన్నా'

మాట్లాడుతున్న అన్నా రాంబాబు

**ప్రజాశక్తి-మార్కాపురం**

సిఎం చంద్రబాబు చెప్పేదొకటి... చేసేది మరొకటి అనేది ప్రజలు గ్రహించారని మాజీ ఎమ్మెల్యే, వైసిపి మార్కాపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి అన్నా వెంకటరాంబాబు పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే అన్నా వెంకటరాంబాబు మాట్లాడారు. విద్యుత్ ఛార్జీలకు వ్యతిరేకంగా ఈ నెల 27వ తేదీ ఉదయం 11 గంటలకు మార్కాపురంలోని విద్యుత్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఎపి ముస్లిం మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మీర్జా షంషీర్ అలిబేగ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గొలమారి శ్రీనివాసరెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు షేక్ సలీం, చాటకొండ చంద్రశేఖర్, షేక్ చిన్నషెక్షావలి, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు అమీరుల్లాఖాన్ పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు

**ప్రజాశక్తి-బాపట్ల జిల్లా**

క్రిస్మస్ పండుగ సందర్భంగా జిల్లా ప్రజలకు రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, జిల్లా ఇన్ ఛార్జ్ మంత్రి కొలుసు పార్థసారథి, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కష్ణప్రసాద్, శాసన సభ్యులు వేగేశన నరేంద్రవర్మ, జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా ప్రజలకు ఆ దేవ దేవుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని, క్రిస్మస్ పండుగ సందర్భంగా ప్రజలు అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.

**ఎస్‌పి ఏఆర్ దామోదర్ శుభాకాంక్షలు**

**ఒంగోలు కలెక్టరేట్:** క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని జిల్లా ప్రజలకు ఎస్‌పి ఏఆర్ దామోదర్ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రపంచానికి శాంతిని ప్రబోధించిన ఏసుక్రీస్తు మార్గం ఆచరణీయమని, ప్రజలందరూ శాంతి, సమాధానాలతో, ప్రశాంత వాతావరణంలో, సంతోషంగా జరుపుకోవాలని ఎస్‌పి కోరారు.

**దామచర్ల శుభాకాంక్షలు**

క్రిస్మస్ పర్వదినం సందర్భంగా ఒంగోలు నియోజకవర్గం పరిధిలోని క్రైస్తవ సోదర, సోదరీమణులకు ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు శుభాకాంక్షలు తెలియజేశారు. క్రిస్మస్ పండుగను యేసుక్రీస్తు జన్మ దినోత్సవంగా క్రైస్తవులు జరుపుకుంటారని, ప్రేమ, కరుణ, దయ.. మూడు సూక్తులకు ఆయన ప్రతిరూపమన్నారు. అటువంటి క్రీస్తు బోధనలు ప్రతి ఒక్కరూ ఆచరించి మంచి మార్గంలో నడుచుకోవాలని సూచించారు.

### క్రిస్మస్ పర్వదినం నేపథ్యంలో

# పటిష్ట భద్రతా చర్యలు

## ఎస్పీ తుషార్‌డూడి

**ప్రజాశక్తి-బాపట్ల జిల్లా**

జిల్లా ప్రజలకు ఎస్పీ తుషార్‌డూడి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. క్రిస్మస్ పర్వదినం సందర్భంగా జిల్లావ్యాప్తంగా ప్రార్ధన స్థలాల వద్ద, ముఖ్యమైన ప్రదేశాలలో పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్పీ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. క్రిస్మస్ పండుగ సందర్భంగా క్రైస్తవ సోదర సోదరీమణులు ప్రార్ధన మందిరాలకు వెళ్లి ప్రార్ధనలలో పాల్గొంటారన్నారు. దానికి తగిన విధంగా భద్రతా పరమైన చర్యలు తీసుకున్నామన్నారు. రాత్రి సమయాలలో పోలీస్ పెట్రోలింగ్ ముమ్మరంగా నిర్వహిస్తున్నామన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రార్ధన మందిరాలు, చర్చిలు, ఇతర ముఖ్యమైన ప్రదేశాలలో పోలీస్ సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. జిల్లా ప్రజలు ఆనందోత్సాహాల మధ్య క్రిస్మస్ పండుగను జరుపుకోవడానికి పోలీస్ శాఖ పరంగా తగిన రక్షణ చర్యలు తీసుకున్నామన్నారు. ప్రజలు కూడా పోలీస్ అధికారులు సూచించే సూచనలకు అనుగుణంగా ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా సంతోషకరమైన వాతావరణంలో క్రిస్మస్ పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని సూచించారు. వాహనాలు నడిపేవారు మద్యం సేవించరాదని, ప్రమాదకరరీతిలో, ఇతరులను భయభ్రాంతులకు గురిచేసే విధంగా వాహనాలు నడపరాదన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు.

సూర్యకుమారికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఆర్డీవో

## ఓటర్ల జాబితాపై సమీక్ష

**ప్రజాశక్తి-బాపట్ల జిల్లా**

రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి మరియు ప్రకాశం,బాపట్ల, పల్నాడు, గుంటూరు జిల్లాల ఓటర్ల జాబితా పరిశీలకులు సూర్యకుమారి మంగళవారం బాపట్ల మున్సిపల్ ఉన్నత పాఠశాలలో ఓటర్ల క్లెయిమ్స్‌పై బూత్ లెవెల్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో బాపట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి పి గ్లోరియా, కె.ఆర్.సి డెప్యూటీవ్ కలెక్టర్ లవన్న, జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారి ఉమా, తహాశీల్దార్ సలీమా తదితరులు పాల్గొన్నారు.

# అమిత్‌షా క్షమాపణలు చెప్పాలి

## ఎంపీ మాగుంటకు కెవిపిఎస్ బృందం వినతి

**ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్**

రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌పై అవమానకర వ్యాఖ్యలు చేసిన కేంద్ర మంత్రి అమిత్ షాను పదవి నుంచి బర్తరఫ్ చేయాలని, బేషరతుగా ప్రజలకు క్షమాపణలు చెప్పాలని కెవిపిఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఎంపీల నివాసాలకు వెళ్లి వినతిపత్రాలు ఇవ్వాలని రాష్ట్ర కమిటీ నిర్ణయం మేరకు మంగళవారం కెవిపిఎస్ జిల్లా కమిటీ బృందం ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డికి అర్జీ ఇచ్చారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రఘురామ్ మాట్లాడుతూ 76 ఏళ్ల భారత రాజ్యాంగంపై చర్చ జరుగుతున్న సమయంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌ను అవమానించేలా వ్యాఖ్యలు చేయడం దారుణమన్నారు. రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని, లౌకికతత్వాన్ని, యావత్తు ప్రజలను అవమానించడమేనని తెలిపారు.

ఎంపీ మాగుంటకు వినతిపత్రం ఇస్తున్న కెవిపిఎస్ నాయకులు

అమిత్ షా తక్షణమే దేశ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పడంతో పాటు, మంత్రి పదవి నుండి తొలగించాలని కోరారు. అంబేద్కర్‌పై అమిత్ షా వ్యాఖ్యలతో మనువాద మతోన్మాద నిజస్వరూపం బయట పెట్టుకున్నారన్నారు. ఈ విషయాలపై ఎంపీగా మాగుంట పార్లమెంట్‌లో ప్రశ్నించాలని వారు కోరారు. కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు వి.మోజేష్ జిల్లా కమిటీ సభ్యులు కొమ్ము బ్రహ్మయ్య పాల్గొన్నారు.